www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 263 | శుక్రవారం 31, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00







# జయ జయహే తెలంగాణకు గ్రీన్ సిగ్నల్

## తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదం



వార్త 2లో

- ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి జూన్ 2 నాటికి పదేండ్లు పూర్తి
- దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు
- జూన్ 2న గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సిఎం వెల్లడి

'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు.



# ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు

చార్మినార్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన

వాటిని అంగీకరించేది లేదు

కెటిఆర్ విమర్శ

వార్త 2లో



# భగవతీ అమ్మన్ ఆలయంలో ప్రధాని మోదీ పూజలు

## 45 గంటల పాటు మౌన ముద్ర

కన్యాకుమారి, అక్షిత ప్రతినిధి :

లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కన్యాకుమారి చేరుకున్నారు.శ్రీ భగవతీ అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆపై వివేకానంద రాక్ పక్కనే ఉన్న తిరువల్లువురు విగ్రహాన్ని ఆయన సందర్శించారు.మోదీ కన్యాకుమారిలో 45 గంటల పాటు ధ్యానం చేయనున్నారు. ప్రతిష్టాత్మక వివేకానంద రాక్ మెమోరియల్‌లో ఆయన ధ్యాన ముద్రలో గడపనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల వేళ కూడా కేదార్‌నాథ్‌లో ప్రధాని మోదీ ధ్యానం చేసిన విషయం తెలిసిందే.కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానంలో పాల్గొనే కార్యక్రమాన్ని అన్ని సోషల్ మీడియా వేదికలపై లైవ్ ఇవ్వనున్నట్లు బీజేపీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపింది.ఇవాళ సాయంత్రం నుంచి జూన్ ఒకటో తేదీ వరకు ఆయన ధ్యాన ముద్రలో ఉంటారు. వివేకానంద రాక్‌లో గతంలో స్వామి వివేకనంద ధ్యానం చేశారు. తమిళ కవి తిరువల్లువురుకు చెందిన 133 అడుగుల ఎత్తైన విగ్రహం ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.


# విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి



వార్త 2లో

- అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి
- యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా
- అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రతి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు.



# ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

- 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు
- ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా
- జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు.

వార్త 2లో



# ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

కేంద్రానికి విన్నవించిన బిజెపి నేత

రాష్ట్రమే సిబిఐ విచారణ కోరాలి

ఢిల్లీలో బిజెపి నేత

ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

వార్త 2లో

# ఇండియా కూటమిదే అధికారం

## ఫలితాలు రాగానే 48 గంటల్లో ప్రధానిని తేల్చేస్తాం

### కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

లోక్ సభ ఎన్నికల్లో ఇండియా నిర్ణయాత్మక తీర్పును పొందుతుందని , 48 గంటల్లోనే ప్రధానిని ఎన్నుకుంటుందని కాంగ్రెస్ నాయకుడు జైరామ్ రమేశ్ గురువారం తెలిపారు. ఇండియా బ్లాక్ గరిష్ఠ సీట్లను పొందగలదని కూడా ఆయన తెలిపారు. ఏడోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం చివరి రోజున ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఇండియన్ నేషనల్ డెవలప్ మెంట్ ఇన్క్లూజివ్ అలెయెన్స్(ఇండియా) దిగువ సభలో 272కు పైగా సీట్లు గెలుచుకుంటుందన్న ధీమా వ్యక్తం చేశారు.ఇండియా 'జన్బంధన్' పార్టీలో ప్రజా తీర్పును పొందాక ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరతాయి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని తీసుకోవాలి, ఎవరిని తీసుకోకూడదనేది నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.నితీశ్ కుమార్, ఎన్. చంద్రబాబు నాయుడు వంటి వారిని చేర్చుకుంటారా? అని అడిగినప్పుడు జైరామ్ రమేశ్ నితీశ్ కుమార్ పల్టీ కొట్టడంలో మాస్టర్' అన్నారు. చంద్రబాబు నాయుడు 2019 లో కాంగ్రెస్ మిత్రపక్షంగా ఉన్నారు. ఇండియా జనబంధన్ ప్రజా తీర్పును పొందాక కేవలం ఇండియా పార్టీలే కాక, ఎన్ డిఏ పార్టీలు కూడా సంకీర్ణంలో చేరొచ్చని అన్నారు.సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీలతో కూడిన కాంగ్రెస్ హై కమాండ్ ఇండియా బ్లాక్ లో ఎవరిని చేర్చుకోవాలో, ఎవరిని చేర్చుకోకూడదన్నది నిర్ణయిస్తుందని వివరించారు.





వార్త 2లో

# కేరళతో పాటు ఈశాన్యంలో నైరుతి ప్రవేశం

# ఫోన్‌ట్యాపింగ్‌పై సిబిఐ విచారణ

### కేంద్రానికి విన్నవించిన బిజెపి నేత

### రాష్ట్రమే సిబిఐ విచారణ కోరాలి

### ఢిల్లీలో బిజెపి నేత ఎన్వీఎస్ ప్రభాకర్ డిమాండ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర హోంమంత్రికి రాష్ట్ర బీజేపీ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. తెలంగాణలో బయటపడుతున్న గత ప్రభుత్వ కుంభకోణాలపై సీబీఐతో దర్యాప్తు జరపాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించేలా రేవంత్ సర్కార్ కేంద్రాన్ని కోరాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ కుంభకోణాలను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను లాక్కునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. తెలంగాణలో ప్రతి వారం ఒక్కో కుంభకోణం వెలుగులోకి వస్తోందన్నారు. గత ప్రభుత్వ కుంభకోణాలు బయట పడుతున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయంగా ఉపయోగించుకునే అవకాశం ఉందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. అక్రమాలు, కుంభకోనాలు వెలుగులోకి వస్తున్నా సీబీఐ దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం కోరకపోవడాన్ని ప్రభాకర్ తప్పుపట్టారు. సివిల్ సప్లైస్ కుంభకోణాన్ని సీబీఐతో దర్యాప్తు జరపాలన్నారు. అనేక ప్రముఖులు, జడ్జీలు ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వార్తలు వచ్చాయన్నారు. దుబ్బాక ఎన్నికల సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాపింగ్ చేశారని, డీజీపీపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి చాలా తేలికగా తీసుకున్నట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర అవతరణ వేడుక లకు సోనియాగాంధీని పిలవడంపై రాష్ట్ర బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. వందల మంది బలిదానాలకు సోనియా గాంధీయే కారణమని, తెలంగాణ ప్రజలకు సోనియాగాంధీ క్షమాపణలు చెప్పి దశాబ్ది వేడుకలకు రావాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహి స్తున్నపుడు అప్పటి ప్రధాని,పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చిన పార్టీలను ఎందుకు ఆహ్వానించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన పార్టీలను ఆహ్వానించనప్పుడు అది పార్టీ కార్యక్రమం అవుతుందన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి సహా అనేక మంది బీజేపీ నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గతంలో డ్రగ్స్,పేపర్ లీకేజీల, నయిమ్ వ్యవహారం వచ్చినపుడు వాటిని కేసీఆర్ రాజకీయంగా ఉపయోగించుకున్నారన్నారు. తెలంగాణ దశాబ్ది వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షం, ఉద్యమకారులు, తెలంగాణ వాదులతో చర్చలు జరపలేదని విమర్శించారు. సోనియాను పిలవడం ఆపి మిగతా పక్షాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. రాష్ట్ర చిహ్నం బయటకు వచ్చిన తరువాత రాష్ట్ర బీజేపీ నాయకత్వం సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు

### చార్మినార్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన

### వాటిని అంగీకరించేది లేదు

### కెటిఆర్ విమర్శ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన కొత్తలోగోలో చార్మినార్ తొలగించడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావు ఆందోళనకు దిగారు. పార్టీ శ్రేణులతో కలిసి చార్మినార్ వద్దనిరసన చేపట్టారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల నేపథ్యంలో మాజీ మంత్రులు పద్మారావు గౌడ్, రాజయ్య, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, పార్టీ నాయకులతో కలిసి చార్మినార్ వద్ద కేటీఆర్ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నగర ప్రగతి కనిపించకు ండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పుల ప్రతిపాదన దృష్ట్యా భారాస నేతలు చార్మినార్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. కేసీఆర్ పేరు కనిపించకుండా ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుం టోంది. రాజకీయ కక్షతోనే మార్పు చేస్తోంది. రాష్ట్ర చిహ్నంలో చార్మినార్‌ను తొలగించడం హైదరాబాదీలను విస్మరించడమే. అమరవీరుల స్థూపం, తెలంగాణ సాంస్కృతిక చిహ్నాలను చేర్చితే అభ్యంతరం లేదు. చిహ్నంలో కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించడం మూర్ఖపు నిర్ణయమే కాగలదని విమర్శించారు. హైదరాబాద్ ఐకాన్‌గా చార్మినార్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. తెలంగాణ ఉద్యమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనలేదు. అందుకే కేసీఆర్ పెట్టిన గుర్తులు మార్చాలని ఆయన చూస్తున్నారు. లోగో మార్పుపై భారాస తరఫున నిరసన కార్యక్రమాలు చేపడతాం అని కేటీఆర్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు నిర్ణయాలు తీసుకుంటున్నదని, వాటిని అంగీకరించేది లేదని కేటీఆర్ అన్నారు. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. పదేండ్లలో సాధించిన ప్రగతిని కాదని కాంగ్రెస్ సర్కార్ మొండి వైఖరి అవలంబిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..లోగో నుంచి కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశ పూర్వకంగా రాజముద్రను మారుస్తున్నదని చెప్పారు.హైదరాబాద్ అంటే అందరికీ గుర్తొచ్చేది చార్మినారని తెలిపారు. ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించొద్దని సూచించారు. కాగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతోనే మార్పు చేస్తున్నదని తెలిపారు. రాజముద్రను ఇంత అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. లోగోలో చార్మినార్‌ను తొలగించడం అంటే హైదరాబాదీలను అవమానించడమే నన్నారు. అధికారిక చిహ్నంలో మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపడతామని హెచ్చరించారు.అమర వీరుల స్థూపాన్ని రాజముద్రలో పెట్టినంత మాత్రాన.. కాంగ్రెస్ పార్టీ వల్ల అమరులైన వారి తల్లిదండ్రులు సంతోష పడరని చెప్పారు. సోనియా గాంధీ బలి దేవత అని చెప్పిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ రేపటి రోజున ఎన్ని కార్యక్రమాలు పెట్టినా మర్చిపోలేని విషయం ఏంటంటే వేలాది మంది మృతులకి కారణమైన ఆ పార్టీని ప్రజలు క్షమించరని స్పష్టంచేశారు. ఇకపోతే తెలంగాణ అధికారిక చిహ్నంలో మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది.. చిహ్నంలో మార్పులు చేర్పులపై కసరత్తులు జరుగుతున్నాయి.. ప్రజలు, ప్రజాజీవితం, ప్రజాస్వామ్యం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, అమరుల త్యాగం తదితర అంశాలు ప్రతిబింబించేలా దీనిని రూపొందించేందుకు రేవంత్ సర్కార్ నిర్ణయించింది.. అయితే, అంతకు ముందున్న చిహ్నంలోని చార్మినార్, కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తారనే ప్రచారం జరుగుతుండటంతో బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. తెలంగాణ చిహ్నం మార్పుపై గురువారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలు తెలుపుతోంది. హైదరాబాద్ చార్మినార్ దగ్గర జరిగిన నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అంతకుముందు రాష్ట్ర చిహ్నం నుంచి చార్మినార్ ను తొలగించడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. చార్మినార్ దశాబ్దాల తరబడి హైదరాబాద్‌కు ఐకాన్‌గా ప్రపంచంలోనే గుర్తింపు పొందిందని.. నగరం గురించి ఎవరైనా ఆలోచిస్తే వారు ప్రపంచ వారసత్వ హోదా పొందేందుకు అన్ని అర్హతలున్న చార్మినార్ గురించి ఆలోచించకుండా ఉండలేరని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనికిరాని కారణాలను సాకుగా చూపుతూ చార్మినార్‌ను రాష్ట్ర అధికారిక ముద్ర నుంచి తొలగించాలని భావిస్తోందంటూ ఎక్స్ లో రాశారు.

# ఎన్నికల ప్రచారంలో మోడీ అనేక ఉల్లంఘనలు

### 421సార్లు మతపరమైన, విభజనవాద వ్యాఖ్యలు

### ధ్యానం చేస్తే జ్ఞానం రాదంటూ ఎద్దేవా

### జూన్ 4న ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి తీర్పు

### మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, క్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగాల్లో 421 సార్లు మతపర, విభజనవాద వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. కులమతాల ఆధారంగా ఓట్లు అభ్యర్థించకూడదని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ.. వాటిని ఉల్లంఘించారన్నారు. అయినా ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలదేన్నారు. తాము కొన్ని సందర్భాల్లో ఫిర్యాదు చేశామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తుదిదశ ప్రచారానికి చివరిరోజైన గురువారం ఆయన దిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ప్రత్యామ్నాయ సర్కారు ఏర్పడేలా ప్రజలు తీర్పు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారు. గత 15 రోజుల్లో మోదీ తన ప్రసంగాల్లో 232 సార్లు కాంగ్రెస్ పేరును ప్రస్తావించారు. 758 సార్లు సొంత పేరునే తలుచుకున్నారు. నిరుద్యోగ సమస్య గురించి మాత్రం ఒక్కసారి కూడా మాట్లాడలేదని ప్రధాని ప్రచార తీరును ఖర్గే ఎండగట్టారు. స్పష్టమైన ఆధిక్యంతో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేస్తూ.. దేశానికి సమ్మిళిత, జాతీయవాద ప్రభుత్వాన్ని అందిస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరోసారి అవకాశమిస్తే ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడం ఖాయమనే అభిప్రాయం ప్రజల్లోనూ వ్యక్తమవుతోందన్నారు. గాంధీపై సినిమా తీసేవరకు ఆయన గురించి ప్రపంచానికి పెద్దగా తెలియదంటూ మోదీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని ఖర్గే కొట్టిపారేశారు. గాంధీ గురించి బహుశా ఆయన చదివి ఉండకపోవచ్చు. కానీ, మహాత్ముడు ప్రపంచవ్యాప్తంగా తెలుసు. ఐరాస సహా వివిధ ప్రదేశాల్లో బాపూజీ విగ్రహాలు ఉన్నాయి. ఒకవేళ మోదీకి గాంధీ గురించి తెలియకపోతే.. రాజ్యాంగం గురించి కూడా పెద్దగా తెలియనట్లే. జూన్ 4 తర్వాత ఎలాగో చాలా ఖాళీ సమయం దొరుకుతుంది. అప్పుడు గాంధీ ఆత్మకథ చదివి, ఆయన గురించి తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు.
లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి చివరి రోజున కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గాంధీజీపై ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మహాత్మాగాంధీ గురించి సినిమా చూసిన తర్వాత చాలామంది తెలుసుకున్నారని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఖర్గే స్పందిస్తూ.. ప్రధానమంత్రి చదువుకుని ఉంటే ఇలాంటి మాటలు చెప్పువారుకాదన్నారు. ఆయన ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గాంధీ గురించి ప్రధానికి తెలియకపోతే రాజ్యాంగం గురించి కూడా తెలియదని అన్నారు. జూన్ 4 తర్వాత మోదీకి ఖాళీ సమయం దొరికితే గాంధీ ఆత్మకథ, సత్యంతో నా అనుభవాలు పుస్తకాలను తప్పక చదవాలన్నారు. ఇకపోతే ప్రధాని మోదీ రాజకీయాలు ద్వేషంతో నిండిపోయాయని ఖర్గే విమర్శించారు. ఈ ఎన్నికలు చిరకాలం గుర్తుండిపోతాయని ఖర్గే పేర్కొన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు కుల, మతాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఓట్లు వేశారన్నారు. మోదీ మాయమాటలను దేశ ప్రజలు నమ్మలేదన్నారు. జూన్4 తర్వాత కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం రాబోతుందని ఖర్గే తెలిపారు.కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం చేయడానికి వెళ్లడంపై ఖర్గే ఘాటుగా స్పందించారు. వివేకానంద కేంద్రంలో ధ్యానం చేయడం వల్లనో, గంగలో స్నానం చేయడం వల్లనో విజ్ఞానం లభించదని,చదువుకోవడం ద్వారా జ్ఞానం లభిస్తుందన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను మతంతో ముడిపెట్టి బీజేపీ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఉల్లంఘించిందని ఖర్గే పేర్కొన్నారు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింప చేశారన్నారు. మోదీ ప్రభుత్వం నియంతృత్వం వైపు వెళుతోందని, ఈ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని ఖర్గే విమర్శించారు.

# కేరళతో పాటు ఈశాన్యంలో నైరుతి ప్రవేశం

### కేరళలో మొదలైన భారీ వర్షాలు...14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్

### వారంలోగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించే ఛాన్స్

### చల్లటి కబురు అందించిన వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ/తిరువనంతపురం, అక్షిత ప్రతినిధి :**

నైరుతి వచ్చేసింది. కేరళ తీరాన్నా గురువారం తాకింది. ఎండలతో అల్లాడుతున్న వేళ దేశ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లటి వార్త అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారం ఉదయం కేరళను తాకినట్లు ఐఎండీ అధికారికంగా ప్రకటించింది. కేర సహా ఈశాన్య రాష్ట్రాలను నైరుతి పవనాలు తాకినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో కేరళవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. 14 జిల్లాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. వారంలో తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశించనున్నట్లు చెప్పారు. లక్షద్వీప్, కేరళలోని కొన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. నాలుగైదు రోజుల్లో రుతు పవనాలు రాయలసీమలోకి ప్రవేశించే ఛాన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. వారం ముందుగానే రుతుపవనాల పురోగమనంతో ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. గతేడాది కంటే ఈసారి ముందుగానే నైరుతి పవనాలు కేరళను తాకాయి. దేశ ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. మన దేశంలో 52 శాతం నికర సాగుభూమికి ఇప్పటికీ వర్షపాతమే ఆధారమే. ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40 శాతం వ్యవసాయ ఉత్పత్తులు దిగుబడి అవుతాయి. అటు, ఈ ఏడాది లానినా అనుకూల పరిస్థితులు, భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్రం చల్లబడడం, ఆగస్ట్ - సెప్టెంబర్ నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉన్న క్రమంలో ఈసారి సీజన్ లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు గత నెలలోనే అంచనా వేశారు. వాయువ్య, తూర్పు, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. 1951 నుంచి 2023 వరకూ ఎల్‌నినో తర్వాత లానినా వచ్చిన సందర్భాల్లో భారత్‌లో తొమ్మిదిసార్లు మంచి వర్షాలు కురిశాయని.. ఈ ఏడాది కూడా రుతుపవనాలు కదలిక అనుకూలంగా ఉందని వివరించారు. సాధారణంగా ఈశాన్య భారతంలో జూన్ 5కు అటు, ఇటుగా రుతు పవనాలు ప్రవేశిస్తాయి. కానీ ఈసారి మే 30నే ప్రవేశించాయి. రేమాల్ తుఫాను ప్రభావంతో రుతు పవనాలు వేగంగా కేరళను తాకినట్లు వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు.

# విత్తన కంపెనీలు సక్రమంగా పనిచేయాలి

### అవసరమైన విత్తనాలను జిల్లాలకు సరఫరా చేయాలి

### యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం విత్తనాల సరఫరా

### అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

విత్తన కంపెనీలు ప్రణాళిక ప్రకారం ప్రత్తి విత్తన ప్యాకెట్లను జూన్ 5లోగా జిల్లాలకు చేర్చాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. అదేవిధంగా కొన్ని జిల్లాల్లో, ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కంపెనీకి చెందిన ఒకే రకమైన విత్తనాలనే రైతులు కోరుతున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. అలా కాకుండా యూనివర్సిటీ పరిశోధనల ప్రకారం మార్కెట్లో లభ్యమవుతున్న అన్ని విత్తన హైబ్రిడ్ల దిగుబడి ఒక్కటేనని ఈ విషయాన్ని రైతులందరికీ సంబంధిత కంపెనీలు తెలియజేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లావారి, కంపెనీవారిగా ప్రత్తివిత్తన ప్యాకెట్ల పంపిణీ, కొనుగోలు వివరాలను పరిశీలిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రత్తి మరియు పచ్చిరొట్ట విత్తనాలు అవసరం మేరకు ఉన్నాయని తెలిపారు. రైతుల అవసరం మేరకు విత్తనాలను ప్రభుత్వ ఆమోదిత దుకాణాల నుంచి కొనాలని సూచించారు. రైతులు విత్తనాలకు సంబంధించి ప్రతి కొనుగోలు బిల్లులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. పత్తి, పచ్చిరొట్ట లభ్యత, విత్తనాల పంపిణీపై రాష్ట్రస్థాయి అధికారులతో వ్యవసాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం సమీక్ష నిర్వహించారు. నకిలీవిత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు, పోలీసులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలకు వచ్చిన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్లు, అధికారులకు ఆదేశించారు. సీడ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... జిల్లాల వారిగా నేటికి 68,16,967 వివిధ కంపెనీల ప్రత్తివిత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# పాలప్యాకెట్ కోసం వెళితే ప్రాణం తీసిన డిసిఎం

### వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొన్న వ్యాన్

### వ్యక్తి ప్రసాద్ అక్కడిక్కడే మృతి..చిన్నారి బాబు సేఫ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరశివారు ప్రాంతంలో దారుణ ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం పాలప్యాకెట్ కోసం వెళ్లిన ఓ వ్యక్తి డిసిఎం రూపంలో వచ్చిన మృత్యువుకు బలయ్యాడు. పాల ప్యాకెట్ కోసం ఉదయాన్నే ఆ తండ్రి తన రెండేళ్ల చిన్నారితో కలిసి వెళ్లాడు. ఇంతలోనే డీసీఎం రూపంలో మృత్యువు అతన్ని కబళించింది. ఏం జరుగుతుందో తెలియని ఆ చిన్నారి గాయాలతో తండ్రి మృతదేహం వద్దే కన్నీళ్లు ఏడుస్తూ కూర్చున్నాడు. స్థానికులు సదరు చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్ శివారు అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ లోని ఇనాంగూడ వద్ద హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై గురువారం ఉదయం కనకప్రసాద్ అనే వ్యక్తి తన రెండేళ్ల కుమారుడితో కలిసి పాల ప్యాకెట్ తీసుకొచ్చేందుకు వెళ్లారు. ఈ క్రమంలో హైవేపై వీరు వెళ్తున్న బైక్‌ను విజయవాడ నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ప్రసాద్ మృతి చెందారు. బాలుడికి గాయాలు కాగా.. తండ్రి మృతదేహం వద్దే ఏడుస్తూ కూర్చున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని చిన్నారిని ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఏపీలోని కొవ్వూరు ప్రాంతానికి చెందినదిగా గుర్తించారు.

# జయ జయహే తెలంగాణకు గ్రీన్ సిగ్నల్

### ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన

### తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 2 నాటికి పదేండ్లు పూర్తి

### దశాబ్ధి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

### జూన్ 2న గీతాన్ని జాతికి అంకితం చేస్తామని సిఎం వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేండ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ధి ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అంకితం చేస్తామని చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్తులో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదంతో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏండ్ల కిందట రాసిన ఈ గీతాన్ని యథాతథంగా అమోదించినట్లు ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సంగీతంతో పాటు స్వరాలు కూర్చారు. సచివాలయంలో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్? కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర గీతంతో పాటు రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ముగింపు వేడుకల నిర్వహణపై చర్చించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రెండు వర్షన్లలో తయారు చేశారు. 2.30 నిమిషాల నిడివితో ఒక వర్షన్, 13.30 నిమిషాల నిడివితో పూర్తి వర్షన్ రూపొందించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆలపించేందుకు వీలుగా పూర్తి గేయంలో ఉన్న మూడు చరణాలతో రెండున్నర నిమిషాల నిడివితో సంక్షిప్త గేయం ఉంటుందని సీఎం ప్రకటించారు. ఈ రెండింటినీ రాష్ట్ర గీతంగానే పరిగణిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కీరవాణి సంగీత సారథ్యంలోని యువ గాయనీ గాయకుల బృందం ఆలపించిన ఈ గీతం అందరినీ అలరించింది. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా తమ ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, అందులో భాగంగానే రాష్ట్రానికి సంబంధించిన సంక్షిప్త రూపం టీఎస్ ను టీజీగా మార్చినట్లు సీఎం తెలిపారు. వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లతో పాటు అన్ని ప్రభుత్వ సంస్థలు టీజీగా మార్పు చేశామన్నారు. కేబినేట్ లో తీసుకున్న నిర్ణయం మేరకే రాష్ట్ర గీతాన్ని ఆమోదించటం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారిక చిహ్నం, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాలని నిర్ణయం జరిగిందని సీఎం చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కళాకారుల నుంచి దాదాపు 500 నమూనాలు తమకు అందినట్లు సీఎం చెప్పారు.

# అస్తవ్యస్తంగా పల్లెపాలన..!?

పల్లెలకు రాని ప్రత్యేకాధికారులు

- స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ప్రజల అవస్థలు
- గ్రామ సభలను నిర్వహించని వైనం
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

**నిధుల లేమి.. పాలకుల పదవీకాలం ముగియటం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం.. వెరసి పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారింది. పారిశుధ్యం నిర్వహణ లేక గ్రామాలు అపరిశుభ్రంగా మారాయి.చెత్త సేకరణ చేయని కారణంగా పలు గ్రామాల్లో గుట్టలుగా చెత్త పేరుకుపో వడంతో వీధులు దుర్గంగభరితంగా తయారవుతున్నాయి. పల్లెలు ఆధ్వాన్నంగా మారడంతో పాటు పాలన గాడి తప్పిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.రామన్నపేట మండలం లోని పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన పై అక్షిత కథనం.**




గ్రామ పంచాయతీల పాలక వర్గాల పదవీ కాలం ముగియడం, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావటంతో పల్లెలు అభివృద్ధిలో వెనుక బాటుకు గురికావొద్దనే ఉద్దేశ్యంతో ప్రత్యేక అధికారుల పాలనకు శ్రీకారం ప్రభుత్వం చుట్టింది. అందులో భాగంగా మండలంలోని పదిహేను గ్రామ పంచాయతీలకు గాను మండల స్థాయి (గెజిటెడ్) అధికారులను స్పెషల్ ఆఫీసర్లు గా నియమించింది. వీరు ఆయా పంచాయతీల కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ నిరంతరం గ్రామాలను సందర్శించాలని ఆదేశించింది. ఇంత వరకు బాగానే వున్నా పల్లెలకు నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్ల పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించటం కారణంగా వారు పంచాయతీల్లో కాన రాని పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామాల్లో పారిశుధ్య పనులు సరిగా చేపట్టకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు వాపోతున్నారు. పంచా యతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 46 ప్రకారం ప్రతి రెండు నెలలకొకసారి పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సభలను నిర్వహించి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామంలో చేపట్టాల్సిన పనులపై నిర్ణయం తీసుకో వడం, ప్రజా సమస్యలపై, గతంలో చేసిన పనులపై చర్చిస్తుంటారు. కానీ ప్రస్తుతం సాగుతున్న ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామసభలు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అధికారుల వాదన మాత్రం మరోలా వుంది.. ప్రభుత్వం నుంచి విడుదలయ్యే ఎస్ ఎఫ్ సీ నిధులు రాకపోవడం, పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్ము అంతంతమాత్రంగానే ఉండటంతో తాగునీరు. పారిశు ద్ధ్యం వంటి కార్యక్రమాలకు తాము సొంతంగా ఖర్చు చేసినట్లు వారు పేర్కొంటున్నారు. కేవలం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల 4 నెలలకొకసారి జనాభా తమాషా ప్రకారం విడుదలవుతు న్నాయని, కానీ అవి ట్రాక్టరు కిస్తీలు, డీజిల్ కార్మికుల వేతనాలకే సరిపోవడం లేదని కొందరు కార్యదర్శులు వాపోతున్నారు. ఏదిఏమైన ప్పటికీ పంచాయతీల నిర్వహణ తమకు భారంగా మా రిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక, తాము ఖర్చు చేసిన డబ్బులు తిరిగి రాక నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుపుతున్నారు.

## స్పెషల్ ఆఫీసర్ల పాలనలో అవస్థలు

పంచాయతీలకు నియమించబడ్డ స్పెషల్ ఆఫీసర్లు మండల స్థాయి అధికారులు కావడంతో వారు తమ సొంత కార్యాలయాల్లోని పనులకు పరిమితమవడం. నిన్న మొన్నటి వరకు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధుల్లో బిజీగా వుండటం ఇలా అనేక కారణాలను సాకుగా చూపుతూ... పంచాయతీలకు హాజరు కాని పరిస్థితి నెలకొంది. దీంతో కార్యదర్శుల పై అజమాయిషీ లేకపోవడం వల్ల వారు ఇష్టా నుసారంగా వ్యవహరించటంతో పాటు.. సమయపాలన పాటించడం లేదని, తమ సమస్యలను పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నారు. గ్రామాల్లో ప్రతి 500 మంది జనాభాకు ఒకరు చొప్పున నియమించిన మల్టీపర్పస్ వర్కర్స్ కు గత నాలుగు నెలలుగా వేతనాలు అందకపో వడంతో వారు పారిశు ధ్య పనులు చేసేందుకు విముఖత చూపుతున్నట్లు తెలుస్తుంది. గత సర్పంచ్ ల కాలంలో వారి వేతనాల విడుదల ఆలస్యం అయినప్పుడు కార్మికులకు. సొంత నిధుల వెచ్చించి పను లు చేయించే వారు. కానీ ప్రస్తు తం ఆ పరిస్థితి లేకుండా పోయింది. దీంతో గ్రామాల్లో చెత్త సేకరణ, మురుగు తొలగింపు, వీధి లైట్ల మరమ్మతు, నీటి సరఫరా లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో లక్షలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ యార్డుల, సెగ్రిగేషన్ షెడ్ ల నిర్వహణ లోపం మూలంగా ఆకతాయిలకు అడ్డాగా మారాయి. మందుబాబు లకు కేరాఫ్ అడ్రస్ గా చెత్త వేరు చేసేందుకు ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్లు నిలుస్తున్నాయి. సుమారు 20 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశానవాటికలు వసతుల లేమి, పంచాయతీల నిర్వహణ లేని కారణంగా పలు గ్రామాల్లో నిరుపయోగంగా మారాయి..

# బెస్ట్ సేవా గ్రహీతకు ఘన సన్మానం



నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త నోముల యాదగిరికి ఈ నెల 23 వ తేదీన మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ వారిచే చిరంజీవి బ్లడ్ బ్యాంక్ హైదరాబాద్ నందు బెస్ట్ సేవా అవార్డు పొందిన సందర్భంగా ఆయన స్వగృహము నీర్నెములలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన రామన్నపేట ప్రైవేట్ ఉపాధ్యాయ బృందం.ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు ఐతరాజు శ్రీనివాస్, వెలిమినేటి మల్లేష్, ముత్యాల స్వామి, బాలకృష్ణ, ముత్యాలు, లింగస్వామి, పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు ఉపయోగపడే అభివృద్ధిని ఎవరైనా అడ్డుకుంటే ఉపేక్షించేది లేదు

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోన సి ఎస్ ఆర్ కాలనీ నుండి మొదలైన ట్రంక్ లైన్ పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ %డ% స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరయు కాలనీ సంక్షేమ సభ్యులు తో కలిసి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సి ఎస్ ఆర్ కాలనీ నుండి మొదలైన ట్రంక్ లైన్ పనులు దాదాపు 10 నుండి 15 కాలనీల వరకు పైగా ఉపయోగపడే ట్రంక్ లైన్ పనులలో ఆటంకాలు కలిగించి మధ్యలో పనులు ఆపేయడం జరిగింది. కావున మళ్ళీ జలమండలి పై అధికారులతో చర్చించి పోలీసు, రెవెన్యూ తో అనుమతులు తీసుకొని మాట్లాడి మళ్లీ పనులను ప్రారంభించి స్వయంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా వివిధ కాలనీవాసులు మరయు నకిలీ జర్నలిస్టుల అని చెప్పుకొని జరిగే పనులలో ఆటంకాలు కలిగిస్తున్నారు, ఇకపై అలాంటివి మల్లీ సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరు జరగుతున్న పనులకు సహకరిస్తూ మిగిలి ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించుకుందామని తెలియ జేశారు. అదేవిధంగా ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని కోరారు..ఈ కార్యక్రమంలో వివిధ కాలనీవాసులు మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# రాష్ట్ర రాజముద్రలో కాకతీయ కళాతోరణం తీసేస్తే ఊరుకోం.. బిజేపి



వరంగల్, అక్షిత బ్యూరో:

తెలంగాణలో కొత్తగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రాజముద్రను అందులో ముఖ్యంగా కాకతీయ కళాతోరణం ను తొలగించి కొత్త ముద్రను విడుదల చేయాలని చూస్తున్న ధోరణిని తీవ్రంగా ఖండిస్తూ వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖిలవరంగల్ లోని కాకతీయ కళాతోరణం దగ్గర నిరసన – బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర లోగోను మార్చొద్దు ..వినయ్ భాస్కర్

వరంగల్, అక్షిత బ్యూరో:

రాష్ట్ర లోగోను మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూఇది కాంగ్రెస్ నిర్ణయంగా భావించడం లేదు.. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకోని వ్యక్తి.. చరిత్రపై అవగాహన లేని వ్యక్తి చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నాడు.. ఆ దుశ్చర్య తప్పు అని చెప్పే ప్రయత్నం చేస్తున్నామనితెలంగాణ చరిత్రను రూపు మాపాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలనీచరిత్ర గుర్తులను తొలగిస్తుంటే వరంగల్ జిల్లా మంత్రులు వ్యతిరేకించపోవడం సిగ్గు చేటనీ కాకతీయులు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొనిఅనేక కార్యక్రమాలు చేశారు .. ప్రజా వ్యతిరేక పనులు చేయలేదనీ టెంపుల్స్, ట్యాంక్స్, టౌన్స్ విధానంతో కాకతీయులు పాలన అందించారనీ ఈ లోగో ఉంటే కేసిఆర్ ప్రజల మదిలో ఉంటారని పిచ్చి ఆలోచనతో.. లోగో తీసేస్తే కేసిఆర్ ను దూరం చేయొచ్చనే ఆలోచనతో ఉన్నట్లు భావిస్తున్నామనికాకతీయ కళా తోరణాన్ని తీసేస్తే చరిత్రను తీసేసిన ద్రోహులుగా మిగిలిపోతారనీకేబినెట్ లో నిర్ణయం తీసుకున్నప్పుడు మేమంతా వ్యతిరేకించాం .. రేవంత్ రెడ్డి చరిత్రకారులతో చర్చిస్తాం అన్నారు.. సబ్ కమిటీ వేస్తాం అన్నారనీకాంగ్రెస్ ప్రభుత్వం కాకతీయ కళా తోరణాన్ని అధికారిక చిహ్నం నుంచి తొలగిస్తే మరోసారి దశల వారీగా ఉద్యమం చేస్తామనిజిల్లా మంత్రులకు అడుగడుగునా నిరసన తెలియజేస్తామని అన్నరు.



# కౌంటింగ్ కేంద్రాలు పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, అక్షిత బ్యూరో:

జూన్ 4వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ



వాకడే, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించి, క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ పటిష్టంగా నిర్వహించుటకు సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య. ఇతర అధికారులు.



# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సమస్యల పరిష్కారానికి కృషి





## పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న జిహెచ్ఎంసి డిప్యూడ్ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాదయాత్ర ద్వారా కాలనీలో పర్యటించి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ అయ్యప్ప గుడి వద్ద తరచుగా పొంగుతున్న డ్రైయినేజీ వ్యవస్థ మరమ త్తులను కాలనీ వాసులతో పరిశీలించి రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఎక్కడైతే మ్యాన్ హెూల్ కవర్స్ డ్యామేజ్ అయిన వాటిని వెంటనే మరమత్తుల పనులు చేయిస్తామని అన్నారు. ఇంటికి సంబంధించిన చెత్తను కవర్లలో మూటగట్టి ఖాళీ ప్లాటులల్లో, ఎక్కడపడితే అక్కడ వేసి వెళ్తున్నారని అట్టి వ్యక్తులపై నిగా పెట్టి జరిమానాలు విధించి కఠినంగా వ్యవహరిస్తామని, కాస్మోపాలిటన్. కాలనీలో పేరుకుపోయిన డిస్మెంటల్ వ్యర్థాలను, చెట్ల కొమ్మలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ వర్షాకాలంలో భూగర్భ జలాలు పెంచే విధంగా ప్రజలు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించిన అనంతరం కాస్మోపాలిటన్ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల ను పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ్మా, యుగంధర్ రెడ్డి, వనం భాస్కర్, గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, జైహింద్ రెడ్డి, నగేష్ భూపాల్, విజయసింహ్మా రెడ్డి పాల్గొన్నారు.

# నూతన భూగర్భ డ్రైనేజ్ పైపులైను పనులను పర్యవేక్షిస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి

గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వద్ద నుంచి బతుకమ్మ కుంట డ్రైనేజ్ పైప్ లైన్ వరకు జరగబోయే నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి జలమండలి మేనేజర్ భవ్య రెడ్డి తో కలిసి పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బస్తీ సభ్యులు సత్యనారాయణ, జగన్, ముఖేష్ మరియు వాటర్ వర్క్స్ సూపర్వైజర్ అనీల్ కుమార్ మరియు బస్తీ సభ్యులు పాల్గొన్నారు



www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రజా సమస్యలపై పెదవి విప్పాల్సిన సమయమిదే !



ఎన్నికల అంకం పూర్తి కావస్తున్న తరుణంలో ప్రజల సమస్యలను ప్రస్తావించి పరిస్కరించే దిశగా అన్ని పార్టీలు ఆలోచించాలి. ఓ రెండేళ్లపాటు రాజకీయాలను పక్కన పెట్టి వళ్లు వంచి పనిచేయాలి. అన్ని పార్టీలు ఇది అలవాటు చేసుకోవాలి. అప్పుడే దేశానికి మేలు చేసినవారు అవుతారు. అలాకాకుండా ఇంకా తమ రాజకీయాలను ప్రయోగిస్తూ పోతే ప్రజలు కూడా సమయం కోసం వేచిచూస్తారు. ముఖ్యంగా అధికారంలో ఉన్న బిజెపి, అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీలు ప్రజల సమస్యలే ఎజెండాగా పనిచేయాలి. ఈ క్రమంలో ఎవరు ఏ పార్టీలోకి మారినా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రజలు కేవలం పాలనా తీరును మాత్రమే చూస్తున్నారు. తాయిలాలకు కూడా లొంగడం లేదు.తాయిలాలు ఇచ్చి..అభివృద్దిని పక్కన పెట్టిన నేతలను దూరం పెడుతున్నారు. అలాగే ప్రజల సమస్యలు, ధరలు, పన్నులు తదితర అంశాలు కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచారంగా మారాయి. పరస్పర విమర్శలు ఎన్ని చేసుకున్నా..ప్రజల్లో ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఓట్లు పడివుంటాయి. జూన్1తో ఏడోదశ పోలింగ్ ముగుస్తుంది. అనంతరం 4న ఓట్ల లెక్కింపు జరిగి..మధ్యాహ్నానికి ఎవరు విజేతలో తేలనుంది. అయితే ప్రధానంగా అధికార బిజెపి ఎక్కడా తన ప్రచారంలో పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం వంటి సమస్యలను ప్రసతావించలేదు. రాముడిని సెంటిమెంటుగా వాడుకుంది. పాక్‌ను వాడుకుంది. పుస్తెమట్టెలను వాడుకుంది. కాంగ్రెస కూటమి బలహీనతలను ప్రచారంలో పెద్దవిగా చేసి చూపింది. కాంగ్రెస్ మాత్రం నిరుద్యోగం, ధరలు, రాజ్యాంగం, ఆదానీ అంబానీలకు దేశ సంపద దోచిపెట్టడం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది. అయితే ఈ అంశాల ప్రభావం ఎలా ఉందన్నది ఇప్పుడే చెప్పలేం. అందుకే రాజకీయ నేతలు అటుఇటుగా మారినా ప్రజలు పట్టించుకోలేదు. పరస్పరం తిట్టిపోసుకున్నా పట్టించుకోలేదరే చెప్పాలి. అలాగే ప్రధానంగా ప్రజల సమస్యలను ఏ పార్టీ కూడా పెద్దగా ప్రచారం చేయలేదు. అందుకే రాజకీయాల్లో బంధాలు శాశ్వతంగా నిలబడడం లేదు.. అటువారు ఇటు ఇటువారు అటు మారుతున్నారు. అధికారం ఉన్న పార్టీల్లోకి వలసలు పెరిగాయి. ఎవరిపై రాజకీయ ప్రేమలు శాశ్వతంగా ఉండవని మాత్రం గుర్తించాలి. ఇక తెలంగాణను తీసుకుంటే ..కాంగ్రెస్‌కు అధికారం రావడంతో పలువురు అధికార పార్టీలో చేరుతున్నారు. ఓట్లు కొల్లగొట్టేం దుకు ఎవరు పార్టీలు మారినా పట్టించుకోలేదు. ఎన్నికలను చూస్తుంటే ప్రజలపట్ల అన్ని పార్టీలు ప్రేమలు ఒలకబోస్తున్నాయి. ఎన్నికల ముందున్న ప్రేమలు ఎన్నికలయ్యాక నిలబడడం లేదు. కులాల వారీగా రాజకీయ ప్రేమలను ప్రకటిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ మెల్లగా పైచేయి సాధిస్తోంది. అధికారంలో ఉండగా బిఆర్‌ఎస్ ఇలాగే వ్యవహరించింది. ప్రజలను పట్టించుకోలేదు. కేవలం కుటుంబ సంక్షేమమే పాలనగా చూసింది. ఇప్పుడు గగ్గోలు పెట్టినా ఆ పార్టీ గురించి ప్రజలు పట్టించు కోవడం లేదు. ఆదిలాబాద్‌లో పత్తిరైతులపై లాఠీఛార్జిని ఖండించిన బిఆర్‌ఎస్ నేతలు..గతంలో అసలు నడ్డీనే విరిచారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ల పేరుతో రైతుల ఉసురు తీసారు. భూములను గుంజుకున్నారు. లాఠీ ఛార్జీలు చేశారు. కోర్టుల చుట్టూ తిప్పారు. జైళ్లలో పడేశారు. ఖమ్మం జిల్లాలో కాల్పులు జరిపారు. మద్దతు ధరలు ఇవ్వలేదు. సకాలంలో గింజలు కొనలేదు. ఇవన్నీ మరచిన బిఆర్‌ఎస్ నేతలు చిలకపలుకులు పలుకుతున్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలపై కపటప్రేమను ఒలకబోసారు. ఇవన్నీ అనుభవించిన ప్రజలు బిఆర్‌ఎస్ అనే పార్టీని, కెసిఆర్ అనే నాయకుడిని ఇంకా నమ్ముతారని అనుకుంటే పొరపాటే. అలాగే తెలంగాణ రాజకీయాల్లో భారతీయ జనతా పార్టీ మెల్లగా సైడ్ ట్రాక్ పడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. బిఆర్‌ఎస్ బాటలోనే బిజెపి కూడా విమర్శలు చేస్తోంది. అంతే తప్ప న ఇర్మానాత్మక సహకారం ఇవ్వడం లేదు. విపక్షం అంటే విమర్శించడమే ఇక్కడి బిజెపి నేతలు నేర్చుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అన్ని అస్త్రాలను ప్రయోగించింది. తెలంగాణ అంటే కెసిఆర్..కెసిఆర్ అంటే తెలంగాణ అని బిల్డప్ ఇచ్చారు. అందుకే బిఆర్‌ఎస్, బిజెపిలకు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు అధికార పార్టీ అదే దూకుడు ప్రయోగిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులు, కాళేశ్వరం విషయంలో బీజేపీ తన వాదనను సమర్థంగా వినిపించడం లేదు. కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందించడం లేదు. బిజెపి విమర్శల వెనక రాజకీయం ఉందా..రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయా అన్నది ప్రజలు బాగా ఆలోచిస్తూనే ఉంటారు. కృష్ణా ప్రాజెక్టులు అప్పగించడం లేదా కేంద్రం ఆధీనంలో ఉంచుకోవడం విషయంలో బిజెపి ఆడుతున్న రాజకీయాలు అంతాఇంతాకాదు. ఇక్కడున్న బిజెపి నేతలు కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్‌లకు రాజకీయం తప్ప తెలంగాణ ప్రయోజనాలు పట్టడం లేదు. వివిధ సమస్యలపై దాటవేత ధోరణి ప్రదర్శించిన బీజేపీకి పార్లమెంట్ ఎన్నికలకు ముందు తీర్చలేని సమస్యగా మారిందని గుర్తించలేక పోయారు. ఇకపోతే బిజెపి నేలవిడిచి సాము చేస్తోంది. బిఆర్‌ఎస్ అలా చేసే చతికిల పడింది. 'కాంగ్రెస్ ముక్త భారత్' అన్న నినాదం తరవాత కాంగ్రెస్ బాగానే పుంజుకుంది. కర్నాటక, తెలంగాణల్లో అధికారం సాధించింది. కాంగ్రెస్ ముక్త భారత్ అన్నది ప్రజల్లోంచిరావాలి. ప్రజలు మూకుమ్మడిగా బిజెపి మాత్రమే దేశానికి అవసరమని గుర్తించాలి. అలా జరగనప్పుడు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్త భారత్ సాధ్యం కాకపోవచ్చు. గత పదేళ్ల బీజేపీ నిర్వాకంలో ఏ రంగం ఎంత అధ్వాన్నస్థితిలో ఉన్నదో మోడీ ద్వయం కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న నేతలు కావచ్చు..ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజల ఆకాంక్షల ను నెరవేర్చామా లేదా అన్నది చెప్పాలి. ప్రత్యక్షంగా అనుభవిస్తున్న ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలను రాష్ట్రాల నాయకులు కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. మరోమారు అధికార ంలోకి వస్తే ఈ సమస్యలను పరిష్కరించాలని సూచించాలి.

# ఆరోగ్య బీమాలోకి ఎల్ఐసీ!

## సంకేతాలిచ్చిన కంపెనీ చైర్మన్ సిద్ధార్థ




న్యూఢిల్లీ,

దేశీయ బీమా దిగ్గజం ఎల్ఐసీ..ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టే ఆలోచనలో ఉన్నది. ఈ విషయాన్ని కంపెనీ చైర్మన్ సిద్దార్థ మోహంతీ సూచనప్రాయంగా వెల్లడించారు. బీమా రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు, దీంట్లోభాగంగానే ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించాలనుకుంటున్నట్లు తెలిపారు.ఇందుకోసం బీమా చట్టం సవరించడం ద్వారా కంపొజిట్ లైసెన్స్‌ను అనుమతించే అవకాశాలున్నాయి. బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ మార్గదర్శకాలకు లోబడి బీమా చట్టం-1938 ప్రకారం ప్రస్తుతం లైఫ్, జనరల్ లేదా ఆరోగ్య బీమా సేవలు అందించడానికి సంస్థలకు వీలులేదు. కానీ, బీమా చట్టాన్ని సవరించే ప్రతిపాదనను ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చింది. దీంట్లోభాగంగానే ఒకే సంస్థకు అన్ని రకాల సేవలు అందించడానికి వీలుపడనున్నది.దీనిపై ఆయన మాట్లాడుతూ..ఆరోగ్య బీమా రంగంలోకి వచ్చే దానిపై అంతర్గతంగా పనులు జరుగుతున్నాయన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఒకే సంస్థకు లైఫ్, జనరల్ లేదా హెల్త్ బీమా సేవలు అందించడానికి అవసరమైన లైసెన్స్‌లు మంజూరు చేయాలని పార్లమెంటరీ ప్యానెల్ సూచించిన విషయం తెలిసిందే.ఇందుకోసం బీమా చట్టాల్లో మార్పులు చేయాలని సూచించింది. ఒకేతాటిపైకి అన్ని రకాల బీమా సేవలు అందించడంతో పాలసీదారుడికి ఆర్థిక ప్రయోజనాలు కలగడంతోపాటు సమయం ఆదాకానున్నది. సింగిల్ పాలసీతో లైఫ్, హెల్త్, పొదుపు సేవలు అందించడానికి వీలు పడనున్నదని కమిటీ సూచించింది.

# రిటైల్లోకి అపర్ణ

## 284 కోట్లతో హైదరాబాద్‌లో షాపింగ్ మాల్

హైదరాబాద్, ప్రముఖ రియల్టీ సంస్థ అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్..తాజాగా రిటైల్-కమర్షియల్, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలోకి అడుగుపెట్టింది. ఇందుకోసం రూ.284 కోట్లతో హైదరాబాద్‌లో అపర్ణ నియో షాపింగ్ మాల్, అపర్ణ సినిమాస్ పేర్లతో ప్రత్యేక వ్యాపారాన్ని ఆరంభించింది. నల్లగండ్ల వద్ద 3.67 ఎకరాల స్థలంలో 3.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో షాపింగ్ మాల్‌ను నెలకొల్పింది. వీటిలో రూ.252 కోట్లను అపర్ణ నియో షాపింగ్ మాల్ కోసం ఖర్చు చేసిన సంస్థ..మరో రూ.32 కోట్లతో అపర్ణ సినిమాస్‌ను తీర్చిదిద్దింది. అలాగే వ్యాపార విస్తరణలో భాగంగా 2027 నాటికి తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లలో నాలుగు మాల్స్‌ను నెలకొల్పనున్నట్లు ప్రకటించింది.

# 4 నెలల్లో 1,762 కోట్లు..

## ట్రేడింగ్ స్కాముల్లో పెద్ద ఎత్తున మోసపోతున్న మదుపరులు

ముంబై,

అమాయకులే లక్ష్యంగా సైబర్ నేరగాళ్ల మోసాలకు తెగబడుతున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు నమోదైన వివిధ సైబర్‌క్రైమ్ కేసుల్లో ఇన్వెస్టర్లు రూ.1,762 కోట్లు నష్టపోయినట్టు ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14సీ) వివరాలు చెప్తున్నాయి. ఆన్‌లైన్ ఇన్వెస్ట్‌మెంట్ మోసం, గేమింగ్ యాప్స్, అల్గరిథమ్ అక్రమాలు, చట్టవిరుద్ధమైన రుణ యాప్‌లు, ఓటీపీలను ఇతరులకు పంపడం వంటి వాటిల్లో బాధితులు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. తాజాగా నవీ ముంబైలోని ఖర్ఘర్ టౌన్‌షిప్‌కు చెందిన ఓ 48 ఏండ్ల వ్యక్తి కూడా షేర్ ట్రేడింగ్ కుంభకోణంలో చిక్కుకుని రూ.1.07 కోట్లు మోసపోయాడు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, పోలీసులు 15 మందిపై 420సహా వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరిలో ఓ యాప్, వెబ్‌సైట్ ఓనర్లు కూడా ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి మే 5 వరకు బాధితుడిని మోసగాళ్లు పలుమార్లు కలిశారని, షేర్ ట్రేడింగ్ నుంచి ఆకర్షణీయమైన లాభాలను ఇప్పిస్తామని నమ్మబలికారని నవీ ముంబై సైబర్ పోలీస్ సీనియర్ ఇన్‌స్పెక్టర్ గజానన్ కదమ్ తెలిపారు. ఈ క్రమంలోనే వివిధ బ్యాంక్ ఖాతాల్లో పెట్టుబడిగా 1,07,09,000 రూపాయలను డిపాజిట్ చేయించుకున్నారన్నారు. అయితే ఆ తర్వాత వారి నుంచి ఎలాంటి స్పందన లేదని, దీంతో మోసపోయానని గుర్తించిన బాధితుడు ఫిర్యాదు చేశాడని గజానన్ వివరించారు.

### మోసపోతున్నాం ఇలా..

సైబర్ నేరగాళ్లు ఫలానా బ్యాంక్ లేదా దర్యాప్తు ఏజెన్సీల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి మోసాలకు పాల్పడుతున్నారు. సీబీఐ, ఎన్ఐఏ, ఈడీ, ఆర్బీఐల అధికారులమంటూ అమాయకులను భయపెట్టి, నమ్మించి బురిడీ కొట్టిస్తున్నారు. తమ ఖాతాల్లోకి భారీగా నగదును బదిలీ చేసేసుకుంటున్నారని వివిధ కేసుల్లో దర్యాప్తు అధికారులు చెప్తున్నారు. కాగా, గత 4 నెలల్లో 3.25 లక్షల బ్యాంక్ ఖాతాలను స్తంభింపజేసిన అధికారులు.. మరో 5.3 లక్షల సిమ్ కార్డులను బ్లాక్ చేశారు. 3,401 సోషల్ మీడియా అకౌంట్లనూ డీఆక్టివేట్ చేశారు. ఆగ్నేయాసియా దేశాల్లోని వివిధ ప్రాంతాలను కేంద్రంగా చేసుకొని భారత్‌ను సైబర్ మోసగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారని 14సీ సీఈవో రాజేశ్ కుమార్ తెలిపారు. వీటిలో కంబోడియా, థాయిలాండ్, మయన్మార్ దేశాలున్నట్టు చెప్పారు.




www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక

**బిజినెస్..**

# వరుసగా నాలుగో రోజు నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు వరుసగా నాలుగో రోజు నష్టాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సూచీలు నష్టాల్లో మొదలయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,826.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత ఏ దశలోనూ సెన్సెక్స్ కోలేదు. ఇంట్రాడేలో 74,986.22 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసిన సెన్సెక్స్.. 74,454.55 పాయింట్ల కనిష్ఠానికి చేరింది. చివరకు 667.55 పాయింట్ల నష్టంతో 74,502.90 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 183.50 పాయింట్లు పతనమై 22,704.70 వద్ద ముగిసింది. మార్కెట్‌లో దాదాపు 1473 షేర్లు పురోగమించగా.. 1871 షేర్లు పతనమయ్యాయి. మరో 90 షేర్లు మారలేదు. హిందాల్కో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివిస్ ల్యాబ్, నెస్లే, సన్ ఫార్మా, సిప్లా, బజాజ్ ఆటో, అదానీ పోర్ట్స్ లాభపడ్డాయి. హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టెక్ మహీంద్రా, బీపీసీఎల్ నష్టాల్లో ముగిశాయి. క్యాపిటల్ గూడ్స్, టెలికాం, హెల్త్‌కేర్, మెటల్, పవర్ లాభాల్లో



ముగియగా.. ఆటో, బ్యాంక్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ 0.3-1 శాతం క్షీణించాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం వృద్ధిని నమోదు చేసింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# రాబోయే ఐపీఎల్ వరకు బిజీబిజీగా టీమిండియా

**అక్షిత ప్రతినిధి :**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ముగిసిన తర్వాత టీ20 ప్రపంచకప్ కోసం సన్నాహకాలు ప్రారంభించింది టీమిండియా. వచ్చే నెల నుంచి ప్రారంభం కానున్నఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ సుమారు నెల రోజుల పాటు జరగనుంది. ఆ తర్వాత కూడా భారత జట్టు పలు సిరీస్‌లు ఆడనుంది. దీని ప్రకారం వచ్చే ఐపీఎల్ సీజన్ వరకు టీమ్ ఇండియా పూర్తి షెడ్యూల్ ఇలా ఉంది. %ు%20 ప్రపంచ కప్ 2024: %ు%20 ప్రపంచ కప్ జూన్ 2 నుండి జూన్ 29 వరకు జరుగుతుంది. వెస్టిండీస్-అమెరికా వేదికగా జరగనున్న ఈ ప్రపంచకప్ లో భారత జట్టు హాట్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతోంది. భారత్ వర్సెస్ జింబాబ్వే: టీ20 ప్రపంచకప్ ముగిసిన తర్వాత భారత జట్టు జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ జూలై 6 నుంచి ప్రారంభమై జూలై 14న ముగుస్తుంది.భారత్ వర్సెస్ శ్రీలంక: శ్రీలంకతో టీమిండియా 6 మ్యాచ్ ల సిరీస్ ఆడనుంది. జూలై-ఆగస్టు నెలలో జరిగే ఈ సిరీస్‌లో ఇరు జట్లు 3 వన్డేలు, 3 టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ %జం% బంగ్లాదేశ్: సెప్టెంబర్ నెలలో బంగ్లాదేశ్‌తో భారత జట్టు 2 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లు భారత్‌లో జరగనున్నాయి.భారత్ వర్సెస్ న్యూజిలాండ్: అక్టోబర్‌లో భారత్, న్యూజిలాండ్ జట్లు మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనున్నాయి. ఈ సిరీస్‌కి కూడా భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సిరీస్ నవంబర్-డిసెంబర్‌లో జరగనుంది. ఈ సిరీస్‌లో భారత్ మరియు ఆస్ట్రేలియా మొత్తం 5 టెస్టు మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఈ సిరీస్ కు ఆస్ట్రేలియా ఆతిథ్యమివ్వనుంది.ఇండియా వర్సెస్ ఇంగ్లండ్: 2025లో ఇంగ్లండ్‌తో భారత్ తొలి సిరీస్ ఆడనుంది. జనవరి-ఫిబ్రవరి మధ్య భారత్‌లో జరిగే ఈ సిరీస్‌లో టీమిండియా 3 వన్డేలు, 5 టీ20లు ఆడనుంది.ఛాంపియన్స్ ట్రోఫీ 2025: %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి-మార్చిలో జరుగుతుంది. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడనున్నాయి.ఐపీఎల్ 2025: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఏప్రిల్, మే నెలల్లో జరగనుంది.





# మా బంధం గురించి ఈ దేశానికి అనవసరం: గౌతమ్ గంభీర్



**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో తనకు ఉన్న సంబంధం గురించి ఈ దేశానికి తెలియాల్సిన అవసరం లేదని మాజీ ఓపెనర్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మెంటార్ గౌతమ్ గంభీర్ అన్నాడు. తమ మధ్య ఉన్న బంధం ప్రజలకు మసాల న్యూస్ ఇచ్చేందుకు కాదని గంభీర్ స్పష్టం చేశాడు. ఐపీఎల్ సందర్భంగా గౌతమ్ గంభీర్, విరాట్ కోహ్లీ మైదానంలోనే గొడవపడిన విషయం తెలిసిందే. కేకేఆర్ కెప్టెన్‌గా గంభీర్ ఉన్నప్పుడు గతంలో ఒకసారి ఈ ఇద్దరూ వాగ్వాదానికి దిగగా.. గతేడాది మరోసారి గొడవపడ్డాడు. లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గంభీర్ ఉండగా.. ఆ జట్టు పేసర్ నవీన్ ఉల్ హక్‌ను తిట్టాడని కోహ్లీతో గంభీర్ వాగ్వాదానికి దిగాడు. అంతకుముందు ఆర్‌సీబీ అభిమానులను గంభీర్ అవమానించగా.. కోహ్లీ తన ఆటతోనే బదులిచ్చాడు. ఈ ఇద్దరి గొడవ గత సీజన్‌లోనే అత్యంత వివాదాస్పద ఘటనగా నిలిచిపోయింది. ఆ తర్వాత గంభీర్ కనిపించినప్పుడల్లా కోహ్లీ ఫ్యాన్స్ అతన్ని ఎగతాళి చేశారు. అయితే ఐపీఎల్ 2024 సీజన్ సందర్భంగా ఈ ఇద్దరూ స్టార్ ఆటగాళ్లు తమ గొడవలకు ముగింపు పలికారు. ఒకరినొకరిని హగ్ చేసుకున్నారు. దాంతో ఈ ఇద్దరి మధ్య ఎలాంటి గొడవ జరగలేదు. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఛాంపియన్‌గా నిలిచింది. గత మూడు సీజన్లలో కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరని ఆ జట్టు.. గంభీర్ రాకతో విజేతగా నిలిచింది. ఈ విజయానంతరం ఓ ఛానెల్‌కు ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూలో గంభీర్‌ను కోహ్లీతో ఉన్న సత్సంబంధాల గురించి ప్రశ్నించగా తనదైన శైలిలో బదులిచ్చాడు. తమ మధ్య ఉన్న బంధం గురించి ఈ దేశానికి అవసరం లేదని చెప్పాడు. 'విరాట్ కోహ్లీతో నాకున్న సంబంధం గురించి ఈ దేశానికి అవసరం లేదు. తన జట్టును గెలిపించేందుకు కోహ్లీ తన భావాలను వ్యక్తికరించాడు. నేను కూడా అదే చేశాను. మా మధ్య ఉన్న సంబంధం ప్రజలకు మసాలా ఇవ్వడానికి కాదు.'అని గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. గతంలో విరాట్ కోహ్లీ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. నవీన్ ఉల్ హక్, గౌతమ్ గంభీర్‌లను తాను హగ్ చేసుకుంటే చాలా మంది బాధపడ్డారని తెలిపాడు. తన ప్రవర్తనను తప్పుబట్టారని చెప్పుకొచ్చాడు. 'ప్రజలు నా ప్రవర్తన పట్ల నిరాశకు గురయ్యారు. ముందుగా నేను నవీన్ ఉల్ హక్‌ను హగ్ చేసుకున్నాను. ఆ తర్వాత గౌతమ్ గంభీర్‌ను కౌగిలించుకున్నాను. దాంతో మసాల వార్తలకు ముగింపు పడింది. గొడవలను కొనసాగించేందుకు మేం ఏం చిన్న పిల్లలం కాదు.'అని కోహ్లీ స్పష్టం చేశాడు.

# సీఎస్‌కే ఎవరిని రిటైన్ చేసుకోనుంది?

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2024 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయింది. ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది. కీలక సమయంలో ఆటగాళ్లంతా గాయాలతో జట్టుకు దూరమవ్వడం సీఎస్‌కే విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా మతీష పతీరణ, ముస్తాఫిజుర్ రెహ్మా, దీపక్ చాహర్ వంటి పేసర్లు కీలక సమయంలో జట్టుకు అందుబాటులో లేకుండా పోయారు. ఆర్‌సీబీతో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించకపోగా.. రన్‌రేట్‌ను కూడా మెరుగుపరుచుకోలేకపోయింది. దాంతో టోర్నీ నుంచి నిష్క్రమించి ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ మ్యాచ్‌లో చివరి వరకు ధోనీ, జడేజా పోరాడినా ఫలితం లేకపోయింది. ఈ మ్యాచ్‌తోనే ధోనీ కెరీర్ ముగిసిందనే ప్రచారం జరుగుతోంది. 42 ఏళ్ల వయసున్న ధోనీ వచ్చే ఏడాది ఆడుతాడా? లేదా? అనేది సందేహంగా మారింది. కవేళ ఆడినా.. వచ్చే ఏడాది మెగా వేలం జరగనున్న నేపథ్యంలో అతన్ని రిటైన్ చేసుకుంటారా? లేదా? అనేది మిడిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇప్పటి వరకు అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటైన్ పాలసీని ఖరారు చేయలేదు. గత మెగా వేలం రూల్స్ ప్రకారం ఒక జట్టు గరిష్టంగా నలుగురిని మాత్రమే రిటైన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందులో ముగ్గురు భారత క్రికెటర్లు, ఒక విదేశీ క్రికెటర్ లేదా ఇద్దరు భారత క్రికెటర్లు, ఇద్దరు విదేశీ క్రికెటర్లు ఉండొచ్చు. కొత్త టీమ్స్ ఎంట్రీతో ఐపీఎల్ 2022 మెగా వేలంలో కు అవకాశం లేదు. ఈ ఆర్‌టీఎమ్ ప్రకారం వేలంలో ఏదైనా టీమ్ తమ ఆటగాడిని కొనుగోలు చేస్తే.. ఆర్‌టీఎమ్ కింద సదరు ఆటగాడికి ఆ డబ్బు చెల్లించి తీసుకోవచ్చు. రిటైన్, ఆర్‌టీమ్ ప్రకారం గరిష్టంగా 5 గురు ఆటగాళ్లనే తీసుకోవాలి. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్‌లో ఆర్‌టీఎమ్‌కు అవకాశం ఇస్తారో లేదో చూడాలి. ఒకవేళ ఇచ్చినా ఐదుగురు ఆటగాళ్ల కంటే ఎక్కువ రిటైన్ చేసుకునే ఛాన్స్ ఉండదు. అయితే 8 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఇవ్వాలని ఫ్రాంచైజీలు కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ తమ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో పాటు స్టార్ ఆల్‌రౌండర్స్ రవీంద్ర జడేజా, శివమ్ దూబే, స్టార్ పేసర్ మతీష పతీరణలను రిటైన్ చేసుకునే అవకాశం ఉంది. ఆర్‌టీమ్ అవకాశం కల్పిస్తే డెవాన్ కాన్వేను కూడా రిటైన్ చేసుకుంటుంది.ఒక వేళ ధోనీ వచ్చే సీజన్ ఆడితే అతన్ని ఆర్‌టీమ్ కింద కొనుగోలు చేయవచ్చు. కానీ ఒక్క సీజన్ కోసం ఆ రిస్క్ చేస్తుందా? లేదా? అనేది చూడాలి. సీఎస్‌కే ఫ్రాంచైజీ వర్గాల ప్రకారం ధోనీ ఆ జట్టు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించే అవకాశం ఉంది.



# రెండో రౌండ్‌లోనే ముగిసిన సింధు పోరాటం



**అక్షిత ప్రతినిధి :**

పారిస్ ఒలింపిక్స్ 2024 ముంగిట భారత స్టార్ షట్లర్ పీవీ సింధు పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. సింగపూర్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో సింధు పోరాటం రెండో రౌండ్‌లోనే ముగిసింది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ పోరులో సింధు 21-13, 11-21, 20-22 తేడాతో వరల్డ్ నెంబర్ 3 ర్యాంకర్ కరోలినా మారిన్(స్పెయిన్) చేతిలో పోరాడి ఓడింది. గంటా 8 నిమిషాలు పాటు సాగిన ఈ పోరులో పీవీ సింధు విజయం కోసం ఆఖరి వరకు పోరాడింది. తొలి గేమ్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన సింధు పూర్తి ఆధిపత్యం చెలాయించింది. దాంతో 21-13తో తొలి గేమ్‌ను సొంతం చేసుకుంది. కానీ రెండో గేమ్‌లో పుంజుకున్న రియో ఒలింపిక్స్ విజేత కరోలినా మారిన్ వరుస పాయింట్లతో చెలరేగింది. సింధుకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పూర్తి ఆధిపత్యం చెలాయించిన స్పెయిన్ షట్లర్.. 11-21 తేడాతో రెండో గేమ్‌ను సొంతం చేసుకుంది. దాంతో డిసైడర్ గేమ్ ఆడాల్సి రాగా.. ఈ వరల్డ్ బెస్ట్ షట్లర్ హోరాహోరీగా తలపడ్డారు. మధ్యలో పుంజుకున్న సింధు వరుసగా పాయింట్లు సాధించి 18-15 తేడాతో ఆధిక్యంలో నిలిచింది. దాంతో సింధు విజయం లాంఛనమేనని అంతా భావించారు. కానీ అనూహ్యంగా పుంజుకున్న కరోలినా మారిన్ వరుస పాయింట్లతో 20-22తో గేమ్‌ను సొంతం చేసుకోవడంతో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మరో రెండు నెలల్లో పారిస్ ఒలింపిక్స్ ప్రారంభం కానుండగా.. సింధు వరుస వైఫల్యాలు బ్యాడ్మింటన్ అభిమానులను కలవరపాటుకు గురి చేస్తున్నాయి.



# 'అందరి దృష్టి పాకిస్థాన్‌లోని హిందువులపై ఉంది'

## రాహుల్ తెవాటియా సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్ రాహుల్ తెవాటియా సోషల్ మీడియా వేదికగా సంచలన పోస్ట్ షేర్ చేశాడు. ఓ వైపు దేశవ్యాప్తంగా ఉన్న సెలెబ్రిటీలు అంతా.. పాలస్థీనాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను ఖండిస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను ఉద్దేశించి సెలెబ్రిటీలు అంతా 'అందరి కళు రఫాపైనే ఉన్నాయి'అనే ఫొటోను సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తున్నారు. అయితే రాహుల్ తెవాటియా మాత్రం పాకిస్థాన్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాల అంశాన్ని లేవనెత్తారు. 'అందరి దృష్టి పాకిస్థాన్‌లోని హిందువులపై ఉంది'అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పంచుకున్నాడు. రాహుల్ తెవాటియా పోస్ట్‌పై నెటిజన్లు సానుకూలంగా స్పందిస్తున్నారు. పాకిస్థాన్‌లో హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలను ధైర్యంగా లెవనెత్తడంపై తెవాటియాను ప్రశంసిస్తున్నారు. భారత్‌లోని ప్రముఖులు అంతా రాహుల్ తెవాటియాను చూసి నేర్చుకోవాలని నెటిజన్లు హితవు పలుకుతున్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. రఫాలోని ఓ శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ దాడి చేయగా.. పిల్లలు, మహిళలు సహా 45 మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రతీ ఒక్కరిని కలిచివేసాయి. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన ప్రముఖులు పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. దాంతో 'అందరి కళ్లు రఫాపైనే ఉన్నాయి' అనే ఫోటో ట్రెండింగ్‌లో నిలిచింది.

# కోచ్ ను ఎంపిక చేసేటప్పుడు కాస్త తెలివిని ప్రదర్శించాలి

## టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ సంచలన ట్వీట్

**అక్షిత ప్రతినిధి :**

టీ20 ప్రపంచకప్ తర్వాత టీమిండియా కోచ్ గా రాహుల్ ద్రవీడ్ పదవీకాలం ముగుస్తుంది. దీని తర్వాత అంటే జూలై 1న టీమిండియాకు కొత్త ప్రధాన కోచ్ రానున్నాడు. ఇందుకోసం బీసీసీఐ దరఖాస్తులను కూడా ఆహ్వానించింది. కోచ్ గా కోల్ కతా నైట్ రైడర్స్ తరఫున టైటిల్ గెలిచిన గౌతమ్ గంభీర్ పేరు మాత్రం ముందంజలో ఉంది. ఐపీఎల్ 2024 టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత గౌతమ్ గంభీర్, బీసీసీఐ సెక్రటరీ జై షా మైదానంలో చర్చలు జరిపారు. దాంతో గౌతమ్ గంభీర్ పేరు ఫిక్స్ అయిందని అంటున్నారు. అయితే దీనిపై బీసీసీఐ ఇంకా అధికారిక ప్రకటన వెలువరించాల్సి ఉంది. టీ20 ప్రపంచకప్ ముగిసిన వెంటనే టీమిండియా ప్రధాన కోచ్ పేరును ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ చేసిన ట్వీట్ సంచలనం రేపుతోంది. 'ఒక ఆటగాడి జీవితంలో కోచ్ పదవి అత్యంత కీలకమైంది. మార్గదర్శిగా, కనికరం లేని శిక్షణతో మైదానంలో అత్యుత్తమ ప్లేయర్‌గా మార్చాల్సిన బాధ్యత ఉంటుంది. వ్యక్తిత్వపరంగానూ తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. కోచ్ పదవి కోసం ఎంపిక చేసేటప్పుడు కాస్త తెలివిని ప్రదర్శించాలి" అని గంగూలీ ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. కోచ్ గా గంభీర్ పేరుపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న వేళ గంగూలీ చేసిన ఈ ట్వీట్ తీవ్ర చర్చనీయాంశమవుతోంది. కోచ్ గా గౌతమ్ గంభీర్ పేరును గంగూలీ వ్యతిరేకిస్తున్నారా? అసలు సౌరవ్ గంగూలీ మైండ్‌లో ఏముందోననే చర్చలు మొదలయ్యాయి. క్రికెటర్‌గా, గౌతమ్ గంభీర్ భారత్‌ను రెండుసార్లు టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. 2007లో తొలి టీ20 ప్రపంచకప్, ఆ తర్వాత 2011లో వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో మెరుగ్గా ఆడాడు. ఇక ఐపీఎల్ కోల్ కతా నైట్ రైడర్స్ కెప్టెన్ గా ట్రోఫీని కూడా అందించాడు. తాజాగా తన మెంటార్ షిప్ తో మరోసారి కోల్ కతాను చాంపియన్ గా నిలబెట్టాడు.



# విత్తనాలు బ్లాక్ మార్కెట్ చేస్తే పిడి చట్టం ప్రయోగం

**గతేడాదికన్నా మించి అందుబాటులో విత్తనాలు**

**కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

**రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా తెలంగాణ అవతరణోత్సవాలు**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో విత్తనాలను బ్లాక్ మార్కెట్‌లకు తరలించి, కృత్రిమ కొరతను సృష్టించే వ్యాపారులపై పీడీ చట్టం కేసులను నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో వానాకాలం పంటలకు విత్తనాల సరఫరా, జూన్ 2వ తేదీన జరిపే రాష్ట్ర అవతరణ ఉత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో గురువారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి గత సంవత్సరం కన్నా అధిక మొత్తంలో వివిధ రకాల పంట విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని సీఎస్ శాంతికుమారి తెలిపారు. విత్తనాల పంపిణీలో ఏవిధమైన ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో అధిక డిమాండ్ ఉన్న పత్తి, సోయా, మొక్కజొన్న హైబ్రిడ్ విత్తనాలు సరిపడా ఉన్నాయని తెలిపారు. వీటితోపాటు జీలుగ విత్తనాలు కూడా కావాల్సినంతగా అందుబాటులో ఉన్నాయన్నారు. వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విత్తన వ్యాపారుల గోదాములు, దుకాణాలను తనిఖీ చేయించాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు. గోదాములు, విత్తన విక్రయ కేంద్రాల వద్ద పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను అక్కడే నియమించాలని సూచించారు. జూన్ మాసాంతం వరకు విత్తన విక్రయాలు కొనసాగే అవకాశం ఉన్నందున, జిల్లా కలెక్టర్లు ప్రతి రోజూ విత్తన పంపిణీలపై సమీక్షించడంతోపాటు విధిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించారు. రైతులతో సమావేశమై, సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారిలో విశ్వాసం కల్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి రైతులు వచ్చి ఇక్కడి విత్తనాలు కొనుగోలు చేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. విత్తనాల లభ్యత సమాచారాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియ చేయాలన్నారు.


తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాష్ట్ర సాధన కోసం అమరులైన వారికి నివాళులు అర్పించిన అనంతరం జాతీయ పతాకావిష్కరణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతికుమారి సూచించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు, జిల్లా అధికారులను ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమంలో అమర వీరులైన వారి కుటుంబ సభ్యులకు, ఉద్యమ కారులకు జిల్లా కలెక్టర్ల ద్వారా ఆహ్వానం పంపుతున్నట్లు తెలియజేశారు.



# కన్యాకుమారి చేరుకున్న ప్రధాని మోడీ

**భగవతి అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం**



**కన్యాకుమారి, అక్షిత ప్రతినిధి :**

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగించుకుని ప్రధాని మోదీ తమిళనాడు లోని కన్యాకుమారి చేరుకున్నారు. అనంతరం ఆయన నేరుగా భగవతి అమ్మన్ దేవాలయానికి వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు తీర్థ ప్రసాదాలతోపాటు శాలువ, అమ్మవారి ఫొటోను ఆలయ పూజారులు అందజేశారు. ఆ తర్వాత స్థానిక వివేకానంద రాక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ రామకృష్ణ పరమహంస, శారదాదేవి, స్వామి వివేకానంద చిత్రపటాల వద్ద పూలు ఉంచి నమస్కరించారు. ధ్యాన మండపంలో సాయంత్రం నుంచి జూన్ 1వ తేదీ వరకు ప్రధాని మోదీ 45 గంటల పాటు ధ్యానం చేయనున్నారు. అయితే ఇదే ధ్యానమండపంలో 131 సంవత్సరాల క్రితం స్వామి వివేకానంద ధ్యానం చేసిన విషయం తెలిసిందే.మరోవైపు సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో జరుగుతున్నాయి. చివరి దశ పోలింగ్ జూన్ 1వ తేదీన జరగనుంది. ఆ క్రమంలో మే 30వ తేదీ సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. అయితే ప్రధాని మోదీ 45 గంటల పాటు ధ్యానం చేయడంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. మోదీ ధ్యానంపై కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు వ్యంగ్య బాణాలు సంధించాయి. ఇక సీపీఐ (ఎం) అయితే ఈ ధ్యానం మీడియాలో ప్రసారం చేయవద్దంటూ ఈసీకి లేఖ సైతం రాసింది. కానీ మోదీ అమ్మాన్ దేవాలయంకు వెళ్లడం.. అలాగే వివేకానంద రాక్ సందర్శించడంకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక 2014లో ప్రతాప్‌గఢ్‌లో, 2019లో కేథార్‌నాథ్‌లో మోదీ.. ఎన్నికల ప్రచారం అనంతరం ధ్యానం చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కన్యాకుమారిలో మోదీ ధ్యానం సందర్భంగా పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు. అందుకోసం దాదాపు 3 వేల మంది పోలీసులను వినియోగిస్తున్నారు.

# ప్రచారం ముగిసింది..

**దేశవ్యాప్తంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికల ప్రచారం**

**జూన్ 1న జరగనున్న చివరి దశ పోలింగ్**

**57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. లోక్ సభ ఎన్నికల 7వ దశ పోలింగ్ జూన్ 1న జరగనున్నది. ఇదే చివరి దశ పోలింగ్. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 57 లోక్ సభ నియోజకవర్గాలకు పోలింగ్ జరగనున్నది. ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు కూడా బరిలో ఉన్నారు. ప్రధాని మోదీ వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. కాగా, కొద్దిసేపటి క్రితం ప్రధాని మోదీ వారణాసి ఓటర్లకు వీడియో సందేశం పంపించిన విషయం తెలిసిందే. కాగా, బీహార్, హిమాచల్ ప్రదేశ్, యూపీ, పంజాబ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార?ండ్ మరియు కేంద్ర పాలిత ప్రాంతాల్లో పోలింగ్ జరగనున్నది. యూపీ, పంజాబ్ నుంచి 13 లోక్ సభ నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ నుంచి 9 లోక్ సభ నియోజకవర్గాలకు, బీహార్ నుంచి 8 లోక్ సభ నియోజకవర్గాలకు, ఒడిశా నుంచి 6 లోక్ సభ నియోజకవర్గాలకు, హిమాచల్ ప్రదేశ్ నుంచి 4 లోక్ సభ నియోజకవర్గాలకు, జార?ండ్ నుంచి 3 లోక్ సభ నియోజకవర్గాలకు, చండీగఢ్ నుంచి ఒక లోక్ సభ నియోజకవర్గానికి పోలింగ్ జరగనున్నది. లోక్ సభ ఎన్నికలను మొత్తం ఏడు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు దశల్లో లోక్ సభ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఇటీవలే జరిగిన 6వ దశలో 57 నియోజకవర్గాల్లో 61.98 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఐదో దశలో 49 నియోజకవర్గాల్లో 62.2 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. నాలుగో దశలో 96 నియోజకవర్గాల్లో 69.16 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మూడో దశ పోలింగ్ లో 94 నియోజకవర్గాల్లో 65.68 శాతం పోలింగ్ నమోదైంది. రెండో దశలో 88 నియోజకవర్గాల్లో 66.71 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక మొదటి దశలో 102 నియోజకవర్గాల్లో 66.14 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. మొత్తం ఏడు దశల్లో జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఫలితాలు జూన్ 4న విడుదల కానున్నాయి. ఆరోజు తేలనున్నది ఏ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రానున్నది అనేది. అయితే, ఇప్పటికే ఇటు బీజేపీ, అటు ఇండియా కూటమి తమకంటే తమకు ఎక్కువ సీట్లు వస్తాయి.. తామే కేంద్రంలో అధికారంలోకి రాబోతున్నామంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# పూరీ చందనోత్సవంలో అపశ్రుతి

**చందనోత్సవంలో బాణాసంచా పేలుడు**

**20 మంది భక్తులకు తీవ్రగాయాలు**

**ఒడిషా, అక్షిత ప్రతినిధి :**

ఒడిషాలోని పూరీ జగన్నాథుడి చందనోత్సవం లో అపశ్రుతి చోటు చేసుకుంది. చందనోత్సవం కార్యక్రమం జరుగుతున్న సమయంలో బాణసంచా పేలిపోయింది. ఈ ఘటనలో దాదాపు 20 మంది భక్తులకు తీవ్రగాయాలయ్యాయి. బుధవారం రాత్రి పూరీలోని నరేంద్ర పుష్కరిణిలో జగన్నాథుడి చందనోత్సవం నిర్వహించారు ఆలయ నిర్వాహకులు. దీన్ని వీక్షించేందుకు వేలాది మంది అక్కడికి తరలించారు. ఈ క్రమంలో కొందరు భక్తులు టపాసులు పేల్చారు. అయితే నిప్పు రవ్వలు బాణసంచా నిల్వ ఉంచిన చోటపడ్డాయి. దీంతో పెద్ద ఎత్తున పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు. మరికొందరైతే ప్రాణాలు కాపాడుకునేందుకు పుష్కరిణిలో దూకారు.

# వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**ఉదయం గన్‌పార్క్‌లో అమరులకు నివాళి**

**సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై కవాతు..లేజర్ షో**

**అక్కడే అందశ్రీ గీతం జయజయహే ఆవిష్కరణ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసారి ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఘనంగా వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్‌పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పెరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పెరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం సోనియా గాంధీ ప్రసంగం, సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు స్వీకర్తలతో ఫోటో సెషన్ అనంతరం కార్యక్రమం ముగుస్తుంది. జూన్ 2వ తేదీ సాయంత్రం ట్యాంక్ బండ్‌పై తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ప్రారంభమవుతాయి. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం 6.30కు సీఎం ట్యాంక్ బండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శిస్తారు. అనంతరం తెలంగాణ కళారూపాల అద్భుత ప్రదర్శనకు అద్దం పట్టే కార్నివాల్ నిర్వహిస్తారు. దాదాపు 700 మంది కళాకారులు ఇందులో పాల్గొంటారు. అనంతరం ట్యాంక్ బండ్ ఏర్పాటు చేసిన వేదికపై 70 నిమిషాల పాటు వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయి. స్టేజ్‌షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్‌బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వారకు భారీ ఫ్లాగ్ వాక్ నిర్వహిస్తారు. దాదాపు 5 వేల మంది ఇందులో పాల్గొంటారు. ఈ వాక్ జరుగుతున్నంత సేపు జయ జయహే తెలంగాణ ఫుల్ వర్షన్ గీతాన్ని విడుదల చేస్తారు. అదే వేదికపై తెలంగాణ కవి శ్రీ అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణికి సన్మానం చేస్తారు. రాత్రి 8.50 గంటలకు పది నిమిషాల పాటు హుస్సేన్ సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా బాణాసంచా కార్యక్రమంతో వేడుకలను ముగిస్తారు. సచివాలయంలో గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖతో పాటు మాజీ మంత్రి జానారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాంతో పాటు కవి అందెశ్రీ, సంగీత దర్శకులు కీరవాణి, సీపీఐ ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, తెలంగాణ బిల్లును ఆమోదించినప్పుడు సభలో ఉన్న మాజీ ఎంపీలు, ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన పార్టీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.జూన్ 2న ఉదయం 9.30గంటలకు గన్ పార్క్‌లో అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు పరేడ్ గ్రౌండ్‌లో ముఖ్యమంత్రి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. పోలీసు బలగాల పరేడ్, మార్చ్ ఫాస్ట్, వందన స్వీకార కార్యక్రమం ఉంటుంది. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాన్ని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ ఆవిష్కరిస్తారు. అనంతరంసోనియాగాంధీ ప్రసంగం, ఆ తర్వాత ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. పోలీసు సిబ్బందికి, ఉత్తమ కాంటింజెంట్లకు అవార్డులను ప్రదానం చేస్తారు.

# పోస్టల్ బ్యాలెట్‌పై హైకోర్టులో వైసిపి పిటిషన్

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటు అంశంలో హైకోర్టును వైసీపీ ఆశ్రయించింది. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మెమోలను సవాల్ చేస్తూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ వెనక రిటర్నింగ్ అధికారి సీల్ వేయకపోయినా చెల్లుబాటు అవుతుందని ఇప్పటికే ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. డిక్లరేషన్‌పై గెజిటెడ్ అధికారి సంతకం ఉండి సీల్ లేకపోయినా చెల్లుబాటు అవుతుందని చెప్పడంతో ఆయన హైకోర్టుకు వెళ్లారు. ఈ మెమోలు కొట్టివేయాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఉద్యోగులంతా కూటమి వైపు మొగ్గు చూపడంతోనే వైసీపీ హైకోర్టుకు వెళ్లిందని తెదేపా నేతలు చెప్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లుబాబు కాకుండా చూసేందుకు వైసీపీ కుటిల రాజకీయాలు చేస్తోందని మండిపడుతున్నారు. ఉద్యోగులంతా కూటమి మద్దతు తెలుపుతున్నారని, ఆ విషయం వైసీపీ అధిష్ఠానానికీ తెలుసన్నారు. అందుకే ఓట్లు చెల్లుబాటు కాకుండా చేసి తమ ఓటు శాతాన్ని పెంచుకోవాలనే ఉద్దేశంతోనే హైకోర్టును ఆశ్రయించారని మండిపడుతున్నారు.


# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**కెసిఆర్‌కు సిఎం రేవంత్ ఆహ్వానం**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**


రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఆహ్వాన లేఖ రాశారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల అధికారిక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తూ కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా లేఖ రాశారు. లేఖను స్వయంగా కేసీఆర్‌కు అందించాలని ప్రభుత్వ సకాహాదారు ప్రోటోకాల్ ఇన్‌చార్జ్, హర్కర వేణుగోపాల్, ప్రోటోకాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్‌లకు బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్‌ను స్వయంగా కలిసి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందించేందుకు కేసీఆర్ సిబ్బందితో అధికారులు చర్చలు జరిపారు. కేసీఆర్ గజ్వేల్ ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఆయన సిబ్బంది తెలిపారు. అక్కడకు వెళ్లి స్వయంగా ఆహ్వాన పత్రిక, లేఖను అందించేందుకు హర్కర వేణుగోపాల్, డైరెక్టర్ అరవింద్ సింగ్ ప్రయత్నిస్తున్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# మహారాణిగా వస్తోన్న బాలీవుడ్ నటి కాజోల్

బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మహారాజ్ఞి'. చరణ్‌తేజ్ ఉప్పల పాటి దర్శకుడు. ప్రభుదేవా, సంయుక్త, నసీరుద్దీషా, జిషుసేన్ గుప్త, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సినిమాకు సంబంధించిన పాత్రలను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఈ టీజర్‌లో కాజోల్ యాక్షన్‌తో అదరగొట్టారు. హిందీతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.




# పుష్ప-2...సూసేకి అగ్గిరవ్వ పాట విడుదల

## శ్రేయా ఘోషాల్ గానంతో..దేవిశ్రీప్రసాద్ సంగీతం

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సీక్వెల్ 'పుష్ప 2' ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలోని తొలిపాట విడుదలై ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండగా.. ఇప్పుడు రెండో సాంగ్ కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి..' అంటూ సాగే కపుల్ సాంగ్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పుష్ప.. పుష్పరాజ్ .. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డే షేకయింది. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు.



# చూడబోతే వారంరోజుల్లోనే పెళ్లి చేసేలా ఉన్నారు

## సోషల్ మీడియా వార్తలపై జాన్వీ కపూర్ వ్యాఖ్య

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో తరచూ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో భాగంగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లిపై వచ్చిన రూమర్స్‌కు చెక్ పెట్టారు. 'ఇటీవల నా పెళ్లికి



సంబంధించిన వార్తలు కొన్ని చదివాను. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు రాశారు. పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన రెండు, మూడు కథనాలు మిక్స్ చేసి అలా రాశారు. నాకు తెలియకుండానే వారంలో పెళ్లి కూడా చేసేలా ఉన్నారు. నేను ప్రస్తుతం కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నా' అని చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఇక ఇటీవల జాన్వీ పెళ్లిపై ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై పెట్టారు.మరోవైపు జాన్వీ తాజాగా సోషల్‌మీడియా వెబ్‌సైట్ రెడిట్(ఖీ।టటతిబి)లో యూజర్లతో చిట్‌చాట్ చేశారు. ఇందులో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన ఫన్నీ రిప్లై వైరల్‌గా మారింది. 'మనం డేట్‌కు వెళ్దామా? అది మంచి స్టోరీ అవుతుంది' అని ఓ యూజర్ అడగ్గా దానికి జాన్వీ సరదాగా స్పందించారు. 'నువ్వు గొడ్డలితో నరికి చంపేసే హంతకుడివి అయితే ఎలా?' అన్నారు. రెడిట్‌ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని జాన్వీ వెల్లడించారు. సోషల్ మీడియా అంటే భయమని ఈ 'దేవర' భామ తెలిపారు. జాన్వీ ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మే31న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు తెలుగులోనూ రెండు సినిమాల్లో నటిస్తున్నారు.



# మహారాజా చిత్రంలో విజయ్ సేతుపతి

పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న తమిళ నటుల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ సేతుపతి. తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, తెలుగు భాల్లో ఓ వైపు హీరోగా.. మరోవైపు నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మక్కళ్ సెల్వన్ 50 నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి మహారాజా టైటిల్‌తో వస్తోంది. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ అందించింది మక్కళ్ సెల్వన్ టీం. నిరీక్షణ దాదాపు ముగిసిపోయింది. మహారాజా ట్రైలర్ రేపు సాయంత్రం 5 గంటలకు రాబోతుందని మేకర్స్ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. ముఖంపై గాట్లతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమా ట్రైలర్‌పై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు.

# త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ

దివంగత నటుడు నందమూరి తారక రామారావు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించడంలో ఫుల్ బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109లో నటిస్తున్నాడని తెలిసిందే. అయితే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంపై మాత్రం ఎప్పుడు ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉన్నా.. క్లారిటీ మాత్రం మిస్సవుతుంది.చాలా కాలంగా డైలమాలో ఉన్న అభిమానులకు మోక్షజ్ఞ ఎంట్రీ త్వరలోనే ఉండబోతుందంటూ క్లారిటీ ఇచ్చాడు బాలకృష్ణ. విశ్వక్‌సేన్ నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడని తెలిసిందే. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో నాకు మంచి అనుబంధం ఉన్న కొద్దిమందిలో విశ్వక్‌సేన్ ఒకరు.





# ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్

### కష్టపడ్డ ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది

### మీసం నాగరాజు యాదవ్ డీసీసీ ప్రధాన కార్యదర్శి




**సిద్దిపేట మే 30 అక్షిత న్యూస్**

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయకుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదు అని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పార్టీ ఎస్సీ విభాగం మండలాధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ యెక్క లక్ష్యం అని ఆయన అన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు మాట్లాడుతూ కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని అని అందులో ఏటువంటి అనుమానాలు పెట్టుకోవద్దు అని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నందున పార్టీ కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు లబ్ది చేకూరే విదంగా తన వంతు సహకారం ఉంటుందన్నారు అనంతరం జిల్లా అధ్యక్షులు విజయు కుమార్ గారిని గజ మాల తో ఘనంగా సన్మానించారు .ఈకార్యక్రమంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్, రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు యాదవ్ ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎస్సీ సెల్ చిన్నకోడూరు మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, %అంబఱ% మండల ప్రధాన కార్యధర్శి గుంజే రాజేందర్ జిల్లా లోని వివిధ మండలాల %ంఎ% డిపార్ట్మెంట్ అధ్యక్షులు రమేష్ , నరహరి, మల్లేశం, కనకయ్య, పుట్ల యేసు , బాలయ్య,సీనియర్ నాయకులు నాయకులు పొన్నాల రాజేష్, మెట్ల అజయ్, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము రాజు, కోదాడి రమేష్, బండి శివకుమార్, పుల్లూరు కనకయ్య మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేర్ హౌసింగ్ ఆస్తి పన్ను రూ.83, 364లు చెల్లింపు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మునిసిపాలిటిలో పన్నుల వసులులో భాగంగా రాష్ట్ర వేర్ హజింగ్ కార్పొరేషన్ గోదాముల పన్ను కింద సుమారు రూ.83, 364లు గురువారం చెల్లించారని మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, రెవెన్యూ ఆఫీసర్ టీ. కళ్యాణి తెలిపారు. పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి అయ్యాయని, బకాయి, ప్రస్తుత సంవత్సర ఆస్తిపన్నులు వసూలు ముమ్మరం చేస్తామన్నారు.

# అనుమానస్పదంలో ఉరివేసుకొని మహిళ మృతి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

సీలింగ్ ఇనుప రాడ్ కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాంపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీం పల్లికి చెందిన రజిత నాంపల్లి మండలంలోని దామెర గ్రామంలోని జిబిఆర్ పౌల్ట్రీ ఫామ్ లో కూలీలుగా గోరటి ధర్మరాజు తండ్రి వెంకటేష్, కొలుగూరి రజిత తండ్రి దుర్గయ్య గత మూడు రోజులుగా కూలి పనులకు వచ్చి పని చేస్తున్నారని తెలిపారు. రోజువారి లాగే పనికి వెళ్లాల్సి ఉండగా గురువారం దాదాపు ఉదయం 7గంటలకు పనికి వెళ్లలేదు కారణం ఏమై ఉంటుంది. అని పిలవడానికి సూపర్వైజర్ గా పని చేస్తున్న చిలుకూరి గణేష్ పిలవడానికి వెళ్లినట్టు తెలిపారు. ఆ సమయంలో రజిత నల్లటి కండువా చున్నితో సీలింగ్ ఇనుప రాడుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించాడు. చిలుకూరు గణేష్ ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి మృతదేహాన్ని దేవరకొండ పోస్టుమార్టం తరలించినట్లు తెలిపారు.



# వేడుకలకు సర్వం సిద్ధం









## ముస్తాబైన పరేడ్ గ్రౌండ్, ట్యాంక్ బండ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ఆవిర్భావ వేడుకల నిర్వహణకు అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. జూన్ 2వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ అవతరణ వేడుకలు జరగనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలతో సంబంధిత అధికారులు పరేడ్ గ్రౌండ్ లో ప్రధాన వేదికతో పాటు, ముఖ్య అతిథులకు, ఆహ్వానితులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా ప్రత్యేక లాంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. వేసవి ఎండల తీవ్రత నేపథ్యంలో కార్యక్రమానికి విచ్చేసే వారందరికి అసౌకర్యం కలగకుండా భారీ టెంట్ లను ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు, త్రాగునీటి సౌకర్యములు, తగు మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్.ఈ.డీ స్క్రీన్ లు, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై కనులపండగగా సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ : జూన్ 2 వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్ పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు, కార్నివాల్, బాణ సంచా లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్ళను ఏర్పాటు చేస్తున్నారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉండనున్నాయి. ప్రధాన స్టేజీ పై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్ నిర్వహించనున్నారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు, నగరంలోని పలు ప్రముఖ హొటళ్ళచే స్టాళ్ళ ఏర్పాటు, చిన్న పిల్లలకు గేమింగ్ షోల ఏర్పాటు చేయనున్నారు.

# కేరళ రాజకీయాల్లో మళ్లీ బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు

### బంగారం తరలిస్తూ పట్టబడ్డ శశిథరూర్ సహాయకుడు

### విచారణకు సహకరిస్తానన్న కాంగ్రెస్ ఎంపి

### ఘటనపై సీరియస్‌గా తీసుకోవాలన్న బిజెపి

**న్యూఢిల్లీ,**

కేరళ రాజకీయాల్లో మరోసారి బంగారం స్మగ్లింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిపైనే ఈ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా కాంగ్రెస్ సీనియర్ ఎంపీ శశిథరూర్ సహాయకుడు బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ కస్టమ్స్ అధికారులకు చిక్కడం కలకలం రేపుతోంది. దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కన్పించడంతో కస్టమ్స్ అధికారులు వారిని కస్టడీలోకి తీసుకున్నారు. తనిఖీలు చేయగా వారి వద్ద 500 గ్రాములకు పైగా బరువున్న మందపాటి బంగారపు గొలుసును గుర్తించారు. దాని విలువ దాదాపు రూ.35లక్షలు ఉంటుందని తెలిపారు. దీనికి సరైన పత్రాలు చూపించనందున అధికారులు వారిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరు ఎంపీ శశిథరూర్ సహాయకుడు శివ కుమార్ ప్రసాద్ అని అధికారులు తెలిపారు. అతడి వద్ద ఏరోడ్రోమ్ ఎంట్రీ పర్మిట్ ఉందని పేర్కొన్నారు. అది ఎంపీ ప్రోటోకాల్ బృందంలో భాగంగా తీసుకున్నాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నామని వెల్లడించారు. తాజా పరిణామాలపై శశిథరూర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ధర్మశాలలో ఉండగా ఈ విషయం తెలిసి షాకయ్యా. అతడు గతంలో నా దగ్గర పనిచేశాడు. ఉద్యోగం నుంచి రిటైర్మెంట్ తీసుకున్న ఆ 72 ఏళ్ల వ్యక్తి తరచూ డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో ఉన్నాడు. అందుకే మానవతా దృక్పథంతో పార్ట్ టైం కింద మళ్లీ విధుల్లోకి తీసుకున్నా. ఎయిర్‌పోర్టు ఫెసిలిటేషన్ విషయంలో నాకు అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్నాడు. అయితే ఇలాంటి తప్పులను క్షమించను. ఈ కేసు దర్యాప్తు కోసం అధికారులకు అన్ని విధాలా సహకరిస్తాను. చట్టం తన పని తాను చేసుకుపోతుందని థరూర్ రాసుకొచ్చారు. ఈ వ్యవహారం కేరళ రాజకీయాల్లో దుమారం రేపింది. తాజా ఎన్నికల్లో తిరువనంతపురం నుంచి థరూర్‌పై పోటీ చేసిన కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ దీనిపై స్పందిస్తూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అంతకు ముందు సీఎం సెక్రటరీ బంగారం స్మగ్లింగ్‌లో చిక్కారు. ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ సహాయకుడిని అరెస్టు చేశారు. ఇండియా కూటమిలోని మిత్రపక్షాలైన సీపీఎం, కాంగ్రెస్.. పసిడి అక్రమ రవాణాలోనూ భాగస్వాములయ్యాయి' అని దుయ్యబట్టారు. 2020లో దుబాయ్ నుంచి తిరువనంతపురం వచ్చిన యూఏఈ దౌత్యకార్యాలయ సిబ్బంది బ్యాగుల్లో 30 కిలోల బంగారం బయటపడిన సంగతి తెలిసిందే. ఆ బ్యాగును కేరళ సీఎం పనరయి విజయన్ స్వయంగా నిర్వహించే ఐటీశాఖలో ఓ ప్రాజెక్టులో బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేసిన స్వప్నా సురేశ్ తెప్పించినట్లు తేలింది.



# పోటీ చేయకుండా మోడీపై అనర్హత వేటు వేయాలి

### దాఖలైన పిటిషన్ కొట్టేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ,**

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోడీని అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన ఒక పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు గురువారం కొట్టివేసింది. ఇది నిరాధార, నిర్లక్షంతో దాఖలుచేసిన పిటిషన్‌గా కోర్టు అభివర్ణించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలు దురుద్దేశంతో కూడుకున్నవని, వీటిని అనుమతించలేమని జస్టిస్ సచిన్ దత్తా పేర్కొన్నారు. తాను పైలట్‌గా పనిచేస్తున్న ఎయిర్ ఇండియా విమానాన్ని 2018లో కూల్చడం ద్వారా దేశ భద్రతను దెబ్బతీయడానికి మోడీ, ఆయన సహచరులు ప్రయత్నించారని కెప్టెన్ దీపక్ కుమార్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఈ పిటిషన్‌ను పూర్తిగా అసంబద్ధమైనదిగా కోర్టు అభిప్రాయపడింది. ప్రధాని మోడీపై నిరాధార ఆరోపణలు చేయడానికే ఈ పిటిషన్ దాఖలు చేశారని న్యాయమూర్తి పేర్కొన్నారు. కేంద్ర హోం మత్రి అమిత్ షా, పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాల అభ్యర్థిత్వాలపై కూడా అనర్హత వేటు వేయాలని పిటిషనర్ కోరారు. తాను ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హుడినని నరేంద్ర మోడీ రిటర్నింగ్ అధికారి ముందు తప్పుడు ప్రతిజ్ఞ చేశారని కూడా పిటిషనర్ ఆరోపించారు. ఎయిర్ ఇండియా అమ్మకంలో చురుకైన పాత్ర పోషించడం ద్వారా ప్రధాని మోడీ సాక్ష్యాలను నాశనం చేశారని ఆయన ఆరోపించారు. తన సర్వీసు రికార్డులను తారుమారు చేయడం ద్వారా తన పైలట్ లైసెన్సును ఎయిర్ ఇండియా రద్దు చేసిందని ఆయన ఆరోపించారు.

# తెలంగాణ పీజీఈసెట్ హాల్‌టికెట్లు విడుదల

తెలంగాణ స్టేట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీఈసెట్) 2024 పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల అయ్యాయి. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తెలంగాణ పీజీఈసెట్ 2024 పరీక్ష జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్ష జరుగుతుంది. మొదటి సెషన్ పరీక్ష ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంటుంది. రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుంది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శుక్రవారం, 31 మే 2024
పేజీలు : 8

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



### -జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ రఘునాథపాలెం మండలం రాములు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలకు మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ పూర్తి కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడ్వాన్స్ ఎంత అందినది పనులు పూర్తయిన వాటి విలువ వివరాలు అడిగారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాల పునఃప్రారంభం లో వచ్చే పిల్లలకు తమ పాఠశాలలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. బడిబాట కార్యక్రమం పై దృష్టి పెట్టాలని పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిఇఓ సోమశేఖరశర్మ ఎంఇఓ శ్రీనివాస్ ఆర్ అండ్ బి డిఇ ఉన్నారు.



## నూతన డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని వినతి

వార్త 8లో



వార్త 2లో

## నకిలీ విత్తనాలు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన అట్టి వారిపై కఠిన చర్యలు



## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

వార్త 4లో

## ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు



వార్త 2లో

## మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం



వార్త 2లో



## గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

వార్త 4లో

# మహిళా సంఘాల ఆర్థిక బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

## త్వరలో మహిళా శక్తి పాలసీ..

## నాణ్యతే కొలమానం.

## ప్రాజెక్ట్ ద్వారా మెరుగైన శిక్షణ అందిస్తాం.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా.




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆదిశగా మహిళా సంఘాలకు మెరుగైన శిక్షణలు కల్పిస్తున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా అన్నారు. గురువారం ఆత్మకూరు ఎస్ మండలం లో మహిళ స్వశక్తి కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు అందించే లక్ష్యంతో రాష్ట్రంలో 70 లక్షల జతల దుస్తులు కుట్టిచ్చే బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. అన్ని జిల్లాలో 45 రోజుల్లో మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఎంతో బాధ్యతాయుతంగా దుస్తులు నాణ్యతతో సిద్ధం చేస్తున్నారని సూర్యాపేట జిల్లాలో పర్యటించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో దుస్తులు ప్రయివేట్ సంస్థలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘాల ఆధ్వర్యంలో కుట్టు కేంద్రాల లో ఒక్కొక్క మహిళా రోజుకు 7 జతలు అందిస్తున్నారని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ పరంగా మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాల లో మహిళ కమిటీలు చేపట్టామని త్వరలో మహిళ పాలసీ చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మండలంలో కట్టింగ్ మిషన్లు అందించడం జరుగుతుందని ఇకపై ప్రతి పనిలో మహిళా సంఘాలకు చేయూత కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ వంటి నగరాల్లో మహిళకు మెరుగైన శిక్షణ ఇచ్చి రెడీమేడ్ దుస్తులలో చేయూత కల్పించడం జరుగుతుందని అన్నారు. తదుపరి మహిళలు కుడుతున్న తీరును పరిశీలించి జిల్లాలో 74 శాతం పూర్తి చేసినందుకు మహిళను, జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్బంగా అభినందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు జిల్లాలో 23 మండలాల్లో గల 783 ప్రభుత్వ పాఠశాలలో 43245 విద్యార్థుల దుస్తులకు గాను 62 ప్రాంతాల్లో 721 మహిళా సంఘాల సభ్యులచే ఇప్పటి వరకు 31940 మంది విద్యార్థులకు దుస్తులు సిద్ధం చేశామని అలాగే మిగిలిన దుస్తులు నిర్దేశించిన సమయం లోపు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు ఆదాయ వనరులు పెంపొందే దిశగా మెరుగైన శిక్షణ కల్పిస్తామని అలాగే ఎక్కడకూడా రాజీ పడకుండా నాణ్యమైన దుస్తులు అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పాఠశాలల పున ప్రారంభం నుండి నూతన దుస్తులు ధరించి వచ్చే విదంగా అన్ని పాఠశాలలు ప్రధానోపాధ్యాయులకు సూచనలు జారీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ మధుసూదన్ రాజు, సి. ఈ. ఓ అప్పారావు, డి. ఈ. ఓ అశోక్, ఏపీ డి సురేష్ కుమార్,, ఎంపీడీఓ .. ఎం పి ఒ సంజీవ్, సిబ్బంది తదితరులు పాల్గొన్న

# మహిళా గురుకుల కళాశాలను చేర్యాలకు తరలింపు

**చేర్యాల,మే 30 అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గం లోని నర్మేట మండలం కేంద్రానికి చెందిన మహిళా గురుకుల కళాశాలను, ఈ విద్యా సంవత్సరం నుండి చేర్యాల పట్టణంలో కొనసాగించేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు ప్రారంభించారు. ఈ కళాశాల స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న భవనంలోకి ఈ విద్యా సంవత్సరం నుండి మహిళా గురుకుల పాఠశాల మరియు కళాశాల అందుబాటులో రానున్నది అని అధికారులు తెలిపారు. గతంలో ఈ భవనంలో కొనసాగినటువంటి సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల సిద్దిపేట జిల్లా కేంద్ర సమీపంలోని మిట్టపల్లి కి తరలిపోయింది. ఆనాటి నుండి ఈ భవనం ఖాళీగా ఉండడంతో ఇందులో నర్మేట సంబంధించిన మహిళా గురుకుల కళాశాలను నడపాలని స్థానిక అధికారులు ఏర్పాటు చేశారు. కనుక సంబంధిత శాఖ అధికారులు ఆ భవనం ఆధీనంలోకి తీసుకొని దానికి కళాశాల పేరు తదితర వాటిని పొందుపరిచి సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చేర్యాల ప్రాంతంలో ఇప్పటికే సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాయ్స్) ఉండగా, తాజాగా మరో (గర్ల్స్ విద్యార్థుల) గురుకుల కళాశాల అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.







# నకిలీ విత్తనాలు అమ్మిన, కృత్రిమ కొరత సృష్టించిన అట్టి వారిపై కఠిన చర్యలు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ .

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

నకిలీ విత్తనాలు అమ్మిన విత్తనాల కృత్రిమ కొరత సృష్టించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు.గురువారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాకు సరిపోయే విత్తనాలు అందుబాటులో ఉన్నాయనిరైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఈరోజు సూర్యాపేట పట్టణంలోని సూర్య ఆగ్రో ట్రేడర్స్, రాఘవేంద్ర ఆగ్రో ట్రేడర్స్ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు మరియు విత్తనాల నిల్వను పరిశీలించినారు. డీలర్లకు పలు సూచనలు చేసినారు. నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని,విత్తనాలు విక్రయించేటప్పుడు రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాల అని తెలిపారు.విత్తనాల అమ్మకాలకు సంబంధించిన రికార్డులను తప్పనిసరిగా వ్రాయాలి ,రోజువారి రైతులకు విక్రయించే వివరాలు ప్రత్యేక రిజిస్టర్లు నమోదు చేయాలి కలెక్టర్ ఆదేశించారు.అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వ్యవసాయ అధికారులతో, సహాయ వ్యవసాయ సంచాలకులు మరియు మండల వ్యవసాయ అధికారులతో కలెక్టర్ విత్తనాల సరఫరా పై సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలలో 23 క్రమశిక్షణ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు అలాగే జిల్లాలో మూడు టాస్కోర్స్ టీములను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఈ టీములో ఆర్డిఓ, డిఎస్పి, అగ్రికల్చరల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారులు ఉంటారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా, మండలాలలో మొత్తం 26 టీములు నిరంతరం పర్యవేక్షిస్తారని, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ అన్నారు . ఈ టాస్క్ ఫోర్స్ టీంను మండల ప్రత్యేక అధికారి ఆధీనంలో పనిచేస్తుంది,ఈ మండల క్రమశిక్షణ బృందంలో లో మండల వ్యవసాయ అధికారి, ఎస్సై మరియు తాసిల్దార్ సభ్యులుగా ఉంటారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు మరియు వివిధ విత్తన దుకాణాల్లో విత్తనాలు సరఫరా అయ్యే వివిధ మార్గాలపై ప్రత్యేక నిగా ఉంచి కల్తీ విత్తనాలు సరఫరా కాకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచుతార నీ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి గారు, ఎస్ఐ లోకేష్ గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజగోపాల్ గారు, మండల వ్యవసాయ అధికారి దినకర్ గారు మరియు ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఆర్టీసి డిపో ఉద్యోగులు కిలో మీటర్ ఆదాయం (ఇపికె) సాధించి ఆర్థికంగా, కేఎంపిఎల్ సాధించి డీజిల్ పొదుపు చేసి ఆయా స్థాయిలలో డిపోను బలోపేతం చేసినందుకు మే నెలలో డ్రైవర్, కండక్టర్లు, మెకానిక్, శ్రామిక్, ఎక్స్ట్రా మైలేజ్ విభాగాలలో ఎన్నికయిన ఆదర్శ ఉద్యోగులకు వారికి ప్రత్యేకంగా ప్రశంసలు తెలియజేస్తూ ఆదర్శ అభినందనసభ గురువారం నిర్వహించి వారిని అభినందిస్తూ నగదు పారితోషికం, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ బిపాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో వీరిని ఆదర్శంగా తీసుకుంటూ ప్రతి ఒక్కరు పురస్కారాలు అందుకొనేందుకు ముందు ఉండాలని, పాటుపడాలని ఆశిస్తున్నానని డిఎం అన్నారు. కార్యక్రమంలో సీఐ భారతిబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరిలున్నారు.

# అంతర్జాతీయ కరాటే సెమినార్ లో ప్రతిభను చాటిన.. బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థిని విద్యార్థులు..

**మేడ్చల్, అక్షిత బ్యూరో:**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోబ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థిని విద్యార్థులు విశాఖలో నిర్వహించిన. అంతర్జాతీయ కరాటే సెమినార్ పోటీలను కరాటే అంబాసిర్, సినీ నటుడు సుమన్ తల్వార్, పర్యవేక్షణలో దక్షిణ భారత వాడోకై కరాటే డో అసోసియేషన్ అధ్యక్షుడు సి హెచ్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జపాన్ గ్రాండ్ మాస్టర్ తకేషి మసుయమ విచ్చేశారు.ఈ పోటీలలో తెలంగాణలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దులపల్లి పరిధి లోనీ డి ఆర్ ఎస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని ,కోడూరు ఆర్యన్ , ఖుషీ శర్మ బ్లాక్ బెల్ట్ 3వ దోన్నె, కట్టా తేజ శ్రీ బ్రిలియంట్ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఎన్ దేవేందర్ గౌడ్ సమక్షంలో శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు కుముటి,కట సెమినార్ ను ప్రతిభను చూపారు.జపాన్ గ్రాండ్ మాస్టర్ ప్రశంసించారు ఈ సందర్భంగా ఇండియన్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులను ప్రతి ఒక్కరు కూడా వారిని



ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. అదేవిధంగా అంతర్జాతీయ కరాటీ లో కొత్త కొత్త మెలుకువ లతో వివిధ దేశాల క్రీడాకారులు దూసుకుపోతున్నారని ఇలాంటి కరాటే శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని ఇలాంటి అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు..

# ఉపాధి హామీ పనుల్లో బయటపడ్డ వెండి నాణాలు



**చేర్యాల(మద్దూరు)మే 30 అక్షిత ప్రతినిధి:**




సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు రోజువారి లాగా గురువారం రోజున పనులకు కూలి పనులు నిర్వహిస్తుండగా ఓ రాగి పాత్ర బయటపడింది, సదరు కూలీలు ఆ రాగి పాత్రను తెరిచి చూసేసరికి, 25 పురాతనమైన వెండి నాణాలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. ఇట్టి విషయాన్ని మద్దూరు మండల ఎమ్మార్వో కు, చేర్యాల సీఐ శ్రీను కు తెలపగా, వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వాటిని స్వాధీనం చేసుకున్నారు.

# పెండింగ్ వేతనాలు15 రోజులలో తక్షణమే ఇవ్వాలని లేనిచో జూన్ 15 నుండి సమ్మె

## కార్మిక సంఘం



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు జీఓ నెంబర్ 60 ప్రకారం ఇప్పించాలని, తదితర డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే జూన్ 15 నుండి సమ్మెకు వెళ్తామని గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయుసి) నాయకులు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సమరద్ శ్రీనివాస్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎండి.సయీద్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 60 ప్రకారం నెలకు 15,094 వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం నేలకు రూ 10,500 రూపాయల వేతనం ఇస్తూ, ఈఎస్ఐ, పిఎఫ్, జమ క్లియరెన్స్ చూపించడం లేదన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బందిని గవర్నమెంట్ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ.24,000 చెల్లించాలని కోరారు. పండుగ, జాతీయ, ఆర్జిత సెలవులు అమలు చేయాలని, 10 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ బీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ క్లియరెన్స్ చూపించాలని కోరారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని, లేనిచో నోటీసు ఇచ్చిన 15 రోజుల తదుపరి సమ్మెకు వెళ్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు సైదులు, అంజిబాబు, కొండల్, హుద్దాస్, నాగరాజు శ్యామల, శాంతమ్మ, మంగమ్మ పాల్గొన్నారు.

# జూన్ నెలలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు...

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జూన్ నెలలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘ ఎన్నికలు నిర్వహిస్తామని, పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 50వేల సభ్యత్వాలు ఉన్నాయని ప్రతి సభ్యుడు తెలంగాణలోని 33 జిల్లాలలో ఎన్నికల నిర్వహిస్తామని, ఏ జిల్లా వారు ఆ జిల్లాలోని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.



నూతన ఎన్నికల్లో మంచి నాయకున్ని రాష్ట్రస్థాయికి అధ్యక్షుడిగా ఎన్నుకోవాలని పద్మశాలి కుల బంధువులను వేముల బాలరాజు కోరారు.

# సీజన్ 5 పవర్ ట్రోఫీ - 2024 ముగింపు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం 44వ డివిజన్ పెవిలియన్ గ్రౌండ్ నందు సీజన్ -5 పవర్ ట్రోఫీ -2024 ఆర్గనైజెడ్ బై హసేన11, ఆర్జీ బాయ్స్ మహబూబాబాద్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో హాసేనా 11 అద్భుతమైన ఆట ప్రదర్శించి కప్ గెలిచింది. ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ చేసిన 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు షేక్ హుస్సేన షేక్ సాదిక్ షేక్ నాగుల్ మీరా మరియు డివిజన్ క్రికెట్ ప్లేయర్స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన హసేన 11 సభ్యులందరు టోర్నమెంట్ కు సహకరించిన నాయకులకు బొకే ఇచ్చి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.




# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని చికిత్స పొందుతు యువకుడు మరణించాడు. మిర్యాలగూడ మండలం జంకు తండా పరిధి జంగాలకాలనీకి చెందిన కొండపల్లి శేఖర్ (23) ఉరి వేసుకుని మరణించాడు. ఈ నెల 28న శేఖర్ ఇంట్లో పైపుకు తాడుతో ఉరి వేసుకోగా వెంటనే చూసిన వారు ఉరి తీసి దింపి వెంటనే ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స జరిపారు, చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించారు. పాత ఇనుము వ్యాపారం చేస్తున్న ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని, అతనికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జూన్ 9 న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు పరీక్ష కేంద్రాల చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పర్యవేక్షించాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంత వరకూ నిరంతర నిఘా తప్పనిసరి అన్నారు. పరీక్ష రాసే అభ్యర్థుల కోసం పరీక్ష కేంద్రాలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు. సెంట్రల్ జోన్ డిసీపీ ఎం. ఎ.భారీ , హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ , ఆర్టీసీ డీఎం ధరం సింగ్, అన్ని పరీక్ష కేంద్రాల అధికారులు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానంలో షాపులకు బహిరంగ వేలం పాట

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని చెరువుబజార్ శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం నందు జూన్ 3 న ఉదయం 10 గంటలకు దేవస్థానం తొమ్మిది షాపులను దేవస్థాన ప్రాంగణంలో బహిరంగ వేలం పాటలో కిరాయికిచ్చుటగాను నిర్ణయించడమైనదని శ్రీ దాసాంజనేయ స్వామి దేవస్థానం మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈ వేలం పాటలో డిపాజిట్ చెల్లించి పాల్గొనగలని కోరారు.వేలం పాట షరతులు పాట ముందు తెలియజేయబడతాయని పేర్కొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

## బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో చేయాల్సిన ఏర్పాట్ల పై గురువారం కమీషనర్ క్షేత్ర స్థాయి లో కార్యాలయ అవరణ లో పర్యటించి పరిశీలన చేసి సమర్థవంతంగా ఏర్పాట్లు చేయడానికి అధికారులకు తగు సూచనలు చేశారు ఈ సందర్భం గా కమీషనర్ ప్రధాన ద్వారం వద్ద గల పోర్టీకో వద్దజెండా ఆవిష్కరించు ప్రాంతం తో పాటు గాంధీ విగ్రహం ప్రాంతం లో కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ వేడుకలను అట్టహాసంగా నిర్వహించడానికి కార్యాలయ ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేయాలని వేడుకలు నిర్వహించే ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కుర్చీల ఏర్పాటు తో పాటు నీడ ఉండేలా టెంట్ ఏర్పాటు వంటి అంశాలను పరిశీలించి ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న కార్పోరేటర్లందరు ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనే విధం గా ప్రత్యేకం గా ఆహ్వానించాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ సిఎంహెచ్ ఓ డా. రాజేష్ హెచ్ ఓ రమేష్ ఈ ఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# జోరుగా నకిలీ విత్తనాల అమ్మకాలు

**శంకర్ అనే రైతుకు నకిలీ కంది విత్తనాలను అంటగట్టిటిన కొడంగల్ ఓం ట్రేడ్ షాప్ యాజమాన్యం**

**100 కి డయాల్ చేసిన రైతు.. పోలీసులకు కంప్లైంట్**

**ఓం ట్రేడ్ షాప్ యజమాన్యంపై క్రిమినల్ కేసు చేయాలని డిమాండ్**






**కొడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ మండలం లోని ఓం ట్రేడింగ్ ఫర్టిలైజర్ షాప్ లో ఎక్స్పైరీ డేట్ అయినా కంది విత్తనాలు 10 కిలో ప్యాకెట్లు శంకర్ అనే రైతు కి అమ్మడం జరిగింది.అనంతరం ఆ రైతు గ్రహించి 100 డయల్ చేసి పోలీసు వారికి కంప్లీట్ చేయడం జరిగింది వెంటనే షాప్ యజమాన్యం రైతుని బెదిరించి ఆ పది ప్యాకెట్లను తిరిగి వారు తీసుకొని భయపెట్టి పంపించేశారు అనంతరం రైతు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. కొడంగల్ పట్టణంలో నకిలీ విత్తనాలు అమ్మడం రైతులకు మోసం చేస్తున్న ఓం ట్రేడ్ కంపెనీ యజమాన్యంపై క్రిమినల్ కేసు బుక్ చేయాలని ఎస్సై బంజారా గిరిజన విద్యార్థి సమైక్య నాయకులు శ్రావణ్ నాయక్ సంతోష్ రాథోడ్ పర్ష పవర్ సంజీవ్ నాయక్ తదితరులు ఫిర్యాదు చేయడం జరిగింది.




# ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి: విద్యాకర్ రెడ్డి

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందించాలని ఫర్టిలైజర్ షాప్ యజమానులకు మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి తెలిపారు.గురువారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలోని 5 ఫర్టిలైజర్ షాపులలో విత్తనాల షాపు ను ఏవో విద్యాకర్ రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు.ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజువారి విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్ ల వారీగా పరిశీలిస్తూ... విక్రయ వివరాలు నమోదు చేస్తూ... ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారి పేరు, చిరునామా, సెల్ నెంబరు వంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టామని, విత్తనాలు ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు అండగా నిలబడాలని, ఫర్టిలైజర్ షాపు యజమానులకు తెలిపారు.విత్తన లైసెన్స్ కలిగిన దుకాణాలలో లభించే అన్ని రకాల పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తి విత్తనాలకే రైతులు మొగ్గు చూపరాదని, ఈ విషయం మండలంలోని రైతులందరూ గమనించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలని గొప్ప సంకల్పంతో చర్యలు తీసుకుంటుందని, ఫర్టిలైజర్ షాప్ యజమానులు డీలర్ రైతులకు అండగా ఉంటూ నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని రైతులు కూడా లూజు విత్తనాలు తీసుకోకుండా! షాపులలో మంచి విత్తనాలు కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర పొంది ఎమ్మార్పీ ధరలకే రైతులు కొనుగోలు చేయాలని, అప్పుడే మంచి పంటలు దిగుబడి వస్తుంది అన్నారు.



# గ్రూప్ 1 పరీక్ష పకడ్బందిగా నిర్వహించాలి

**పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతులు లేవు.**

**పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన.**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**


**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో వచ్చే జూన్ 9న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సజావుగా జరిగేలా పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీఎస్పీఎస్సీ గ్రూప్ 1 పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు , అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, అదనపు కలెక్టర్ ఎం. నాగేశ్వర రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 9వ తేదీ న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ వన్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అదేవిదంగా స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. సూర్యాపేటలో ఏర్పాటు చేయనున్న 32 కేంద్రాల్లో 9745 మంది అభ్యర్థులు పరీక్షను రాయనున్నారని,




అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా నిరంతర విద్యుత్ , త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వాచ్, సెల్ ఫోన్ అలాగే బూట్లు తదితర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని ఆదేశించారు. నియమించిన వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద మెడికల్ స్టాల్ చేపట్టాలని, అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అదేవిదంగా ప్రశ్నాపత్రాలు ఎట్టి పరిస్థితిలో కూడా పరీక్షా ముగిసే వరకు బయటకు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి అదనపు ఎస్పీ నాగేశ్వర రావు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తామని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జూన్ 3 నుండి 19 వరకు చేపట్టే బడిబాట బ్రోచర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, యస్.వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్. కో ఆర్డినేటర్ డా" వెంకటేశమ్, డి.ఈ. ఓ అశోక్, ఏ ఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ భక్తులు మృత్యుంజయ హెూమ పూజలు



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజు కొన్నే గ్రామంలో హనుమాన్ గుడిలో... హనుమాన్ భక్తులు యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. మృత్యుంజయ హెూమం, విగ్నేశ్వర హెూమం, హనుమాన్ హెూమం జరిపించడం జరిగింది. స్వామివారికి చందనాభిషేకం వేయడం జరిగింది. అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శివకుమార్ గౌడ్ స్వామి, శ్రీనివాస్ స్వామి, శంకరయ్య స్వామి, బాలరాజ్ స్వామి, శివ స్వామి, మహేందర్ స్వామి, భద్రయ్య స్వామి, శ్రీకాంత్ స్వామి, అభినయ్, పులి రాజ స్వామి, వనపర్తి స్వామి సుధాకర్, భాస్కర్, గ్రామ హనుమాన్ మాల ధరించిన స్వాములందరూ పాల్గొన్నారు.

# మూతబడిన ప్రభుత్వ బడులను తెరిపించాలి

**సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక డిమాండ్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జూన్ 3 నుండి జరగబోయే బడిబాట కార్యక్రమంలో మూత బడిన ప్రభుత్వ బడులను తెరిపించి, ఉపాద్యాయుల తో, విద్యార్థుల నమోదు ప్రక్రియను చేపట్టాలని సూర్యాపేట సామాజిక అధ్యాయన్వేదిక కన్వీనర్ న్యాయవాది లింగంపల్లి .భద్రయ్య అన్నారు. నూతన కల్ మండలంలో లోని బడులు మూతబడిన ఆవాసాలు ఐన రామలిగాపురం, బద్య తండ ప్రజల వద్దకు వెళ్లి,గ్రామాలను సందర్శించి వారి అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ,ప్రజలందరూముక్త కంఠంతో ప్రభుత్వ బడి గ్రామంలో ఉండాలని అభిప్రాయాన్ని వ్యక్తం పరిచారు అన్నారు.ప్రభుత్వం వెంటనే తగు చర్యలు చేపట్టాలి అన్నారు.వేదిక కోటి కన్వీనర్ రేపాక. లింగయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మూతబడిన, మూసివేయబడిన ప్రభుత్వ పాఠశాలలను అన్నిటినీ తెరిపించి పేదలకు విద్యను అందుబాటులో ఉంచాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులనితిని కల్పించి, సరిపోవు ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యను అందించాలి అన్నారు. అదే విధంగా పర్యవేక్షణ అధికారుల పోస్టులను అన్నిటినీ యుద్ధ ప్రాతిపాదికన నియమించి పాఠశాలలపై పర్యవేక్షణ పెంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో చామకూరి




నర్సయ్య, నారబోయిన. వెంకట్ యాదవ్,జి. కోటయ్య,ఆవుల.నాగరాజు, నాగేందర్ నాయక్, మాధవ రెడ్డి, యోగానంద, ఆనంద భాస్కర్, క్రాంతికుమార్, పాతులోతు వెంకన్న ,రాజ శేకర్,నకిరేకంటి. వెంకన్న,అంబేద్కర్,చిరంజీవి , దీకొండ వెంకటేశ్వర్లు. ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

# -సెంటర్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి...!

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న**

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**

మరిపెడ మున్సిపాలిటీ పట్టణంలో గత కొంతకాలంగా సెంట్రల్ లైటింగ్ లేక పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ (ఎం) మరిపెడ మండలం కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణం కేంద్రంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సెంటర్ లైటింగ్ కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయన మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. లైటింగ్ కోసం వేల వేల ఖర్చు పెడుతున్న మున్సిపాలిటీ అధికారులు ప్రజలకు వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెంటర్ లైటింగ్ అట్లాగే ఆవాస ప్రాంతాలలో ఉన్న వీధిలైట్లను మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు.



# విత్తన పరీక్షల్లో వేగం పెంచి, విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

విత్తన పరీక్షల్లో వేగం పెంచి విత్తన విక్రయాలకు త్వరితగతిన చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు.గురువారం కలెక్టర్ రఘునాథపాలెం లోని భూసార పరీక్షా కేంద్రం సందర్శించి విత్తన తనిఖీల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు.విత్తనాలు జిల్లాకు చేరగానే సంబంధిత పరీక్షలు చేపట్టి శాంపిల్ ఇచ్చిన 4 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలన్నారు. పరీక్షల్లో జాప్యం జరిగితే విత్తనాలు రైతులకు అందడంలో ఆలస్యం అవుతుందని ఆయన తెలిపారు.అనంతరం కలెక్టర్ రఘునాథపాలెం పీఏసిఎస్ సందర్శించి అక్కడ ఉన్న రైతులతో సంభాషించారు.ఏ పంట సాగు విత్తనాల సబ్సిడీ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మిర్చి పత్తి వరి సాగుచేస్తున్నట్లు సమస్యలు లేవని రైతులు కలెక్టర్ తో అన్నారు.కలెక్టర్ రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ చేశారు.అనంతరం రఘునాథపాలెం లోని జై కిసాన్ విత్తన షాపును కలెక్టర్ తనిఖీ చేశారు. పత్తి విత్తనాల ప్యాకెట్ల గ్రోత్ టెస్ట్ ఇన్వాయిస్ షాపు లైసెన్స్ స్టాక్ రిజిస్టర్ రైతుల రిజిస్టర్ స్టాక్ బోర్డ్ లను తనిఖీలు చేశారు.స్టాక్ వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని రైతులకు విత్తనాల లభ్యతపై అవగాహన కల్పించాలని అన్నారు.

# విత్తనాలు ఎరువుల షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్...





## రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందాలి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలు ఎరువులు సకాలంలో అందేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ తెలిపారు.గురువారం జనగామ జిల్లా కేంద్రంలోని జెకేఎస్ విత్తనాల షాపు ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ముందుగా రిజిస్టర్లను తెప్పించుకొని రోజువారి విక్రయాలను పరిశీలించారు. అదేవిధంగా విత్తనాల స్టాకు నిల్వలను రిజిస్టర్ ల వారీగా పరిశీలిస్తూ విక్రయ వివరాలు నమోదు చేస్తూ, ఏ రైతుకు విక్రయిస్తున్నారో వారి పేరు, చిరునామా, సెల్ నెంబరు వంటి పూర్తి వివరాలు తప్పనిసరిగా ఉండా లన్నారు.వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని, విత్తనాలు ఎరువుల విక్రయాలలో రైతులు మోసపోకుండా రైతులకు అండగా నిలబడాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులతో ఫోన్లో స్వయంగా మాట్లాడారు. రైతులు ఎమ్మార్పీ ధరకే విత్తనాలు కొనుగోలు చేశామని తెలపడంతో సంతృప్తి వ్యక్తం చేశారు.విత్తన లైసెన్స్ కలిగిన దుకాణాలలో లభించే అన్ని రకాల పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయని, కేవలం ఒక రకమైన పత్తి విత్తనాలకే రైతులు మొగ్గు చూపరాదని ఈ విషయం జిల్లాలోని రైతులందరూ గ్రహించాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయాలని గొప్ప సంకల్పంతో చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియల్లో పాల్గొన్న వేముల



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి.**

నకిరేకల్ మండలం నార్సింహ పురం మారెడ్డి లింగారెడ్డి చిన్న కుమారుడు మా రెడ్డి సందీప్ రెడ్డి నేవీ లెఫ్టినెంట్ ఆఫీసర్ డ్యూటీ కి వెళ్తుండగా కర్ణాటక రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహంపై పూలమాలయన్స్ నివాళు లర్పించారు. అనంతరం వేముల వీరేశం మాట్లాడుతూ చిన్న వయసులోనే తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత ఉద్యోగం సంపాదించి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి సందీప్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేవీ ఆఫీసర్లు,గ్రామ ప్రజలు నాయకులు కౌన్సిలర్లు పెద్ద మొత్తంలో నివాళులర్పించారు.

# సీనియర్ ఐఏఎస్ అధికారి పై వచ్చిన అవినీతి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం...

## జనగామ “గోపా” వ్యవస్థాపక అధ్యక్షులు కన్న పరశురాములు....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ విద్యాశాఖ సర్వశిక్ష అభియాన్ లో 2400 కోట్ల భారీ స్కాంకు స్కెచ్ వేసి, ఇప్పటికే 150 కోట్లు దిగమింగినట్టు సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం పై ఆంధ్రప్రభలో వచ్చిన కథనాన్ని గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) జనగామ వ్యవస్థాపక అధ్యక్షులు కన్న పరశురాములు తీవ్రంగా ఖండించారు. నీతి, నిజాయితీ, నిబద్ధతకు మారు పేరుగా విధులు నిర్వహిస్తున్న బుర్ర వెంకటేశం సీనియర్ ఐఏఎస్ అధికారి పై అవినీతి ఆరోపణలు చేయడం. తెలంగాణ బీసీ సమాజాన్ని కించపరచ డమేననీ ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత గత కేసీఆర్ ప్రభుత్వంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పలుశాఖల్లో కీలక పదవులను సమర్థవంతంగా నిర్వహించిన కారణంగానే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంలో కీలకమైన విద్యాశాఖతో పాటు, ఇతర 5 ముఖ్యశాఖల్లో అదనపు బాధ్యతలు అప్పగించారని అన్నారు. ఇది జీర్ణించుకోలేని ఒక వర్గం అవినీతిని అంటగట్టి ఆరోపణలు చేస్తోందని భావించ వలసి వస్తుందని అన్నారు. అవగాహన లేమితో అసంబద్ధ ఆరోపణలు చేస్తూ, లేనిది ఉన్నట్టుగా, ఉన్నది లేనట్లుగా కథనం అల్లి పరోక్షంగా అర్థం వచ్చేటట్లు రాయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తెలుసుకోకుండా ఒక నిజాయితీ ఐఏఎస్ అధికారి పై ఇలాంటి నిరాధారమైన చౌకబారు ఆరోపణలు చేస్తూ కట్టుకథలు అల్లడం. పాత్రికేయ వృత్తి కి తగదని ఆయన అన్నారు.



# తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ ఎన్నికల బరిలో జాయింట్ సెక్రటరీగా కొండ విజయ్ పోటీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ ఓలింపిక్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ బరిలో తెలంగాణ హకీ ఆద్యక్షుడు, చందానగర్ నివాసి కొండ విజయ్ కుమార్ ఉన్నారు. ఫతేమైదాన్ తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల అధికారికి ఈ మేరకు కొండ విజయ్ కుమార్ నామినేషన్ ను అందచేసారు. జూన్ 9 న తెలంగాణ ఓలింపిక్ భవన్ లో ఏన్నికల జరగనున్నాయి. మాజీ ఏం.పి జితేందర్ రెడ్డి ఆద్యక్షుడుగా పోటి చేస్తున్న ప్యానల్ నుండి పోటి చేస్తున్నట్లు కొండ విజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ఓలింపిక్ ఆసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా తనకు%ు% అవకాశం వస్తే తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తానని తెలంగాణ హకీ అధ్యక్షుడు కొండ విజయ్ తెలిపారు.

# సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## కార్మిక వ్యతిరేక బీజేపీ ని కట్టడి చెయ్యాలి

## సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



కార్మిక వ్యతిరేక బీజేపీ ని కట్టడి చెయ్యాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకుబ్ అన్నారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రం లో సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న 1970లో సిఐటియు పుట్టి నేటికీ 54 సంవత్సరాల అయిందని నాటినుండి నేటి వరకు కార్మికుల పక్షాన ప్రజా సమస్యల ఏజెండాగా తీసుకొని పనిచేస్తుందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులు రైతులకే కాదు అన్ని వర్గాల ప్రజలకు మొత్తం దేశానికి ద్రోహం చేస్తుందని అన్నారు. ఈ దేశంలోని శ్రామిక ప్రజలందరూ ఒకటావ్వాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఒకటే నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా నిజమైన సాధికారత కోసం ఐక్య పోరాటాలు కొనసాగించటానికి ఇది అనువైన సమయం అని అన్నారు. విభజన శక్తులను ఎదురిస్తూ శ్రామిక వర్గ ఐక్యతను కాపాడటంలో సిఐటియు ముందంజలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పరిశ్రమలను లూటి చేస్తుందని అన్నారు. కార్మికుల సొమ్ముని బడా పెట్టుబడిదారులకు తోచిపెడుతుందని అన్నారు. అందుకే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం బిజెపికి వ్యతిరేకంగా పనిచేసిందని అన్నారు. రాబోవు రోజుల్లో పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకన్న, జూలకంటి బిక్షం రెడ్డి, సాయి, నరసయ్య, వెంకన్న, రాములు, సతీష్, కిషోర్, విద్య నాయక్, రవి, శీను, లింగారెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

# పకడ్బందీగా నిర్వహించాలి...

## జూన్ 1 నుంచి అందుబాటులోకి గ్రూప్ - 1 ప్రిలిమ్స్

## హాల్ టికెట్ లు...

## జూన్ 3 నుంచి 19 వరకు

## బడిబాట కార్యక్రమం...

## జూన్ 10లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తిచేయాలి...

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పోలీసు పరేడ్ నిర్వహించాలని, అలాగే బందోబస్తు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ లో జెండా ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. మండలాల్లో, గ్రామాల్లో, మునిసిపల్, ఇతర కార్యాలయాల్లో ఉదయం 9 గంటలలోపు జెండాను ఆవిష్కరించాలని సూచించారు. ప్లాస్టిక్ జెండాలను ఉపయోగించకూడదన్నారు. వేడుకలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, ఫైర్, తదితరాలు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అదే విధంగా ఈ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించుటకు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 1 నుంచి అందుబాటులోకి గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్ టికెట్ లుఅనంతరం గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లపై ఆయన సమీక్షించి మాట్లాడారు. (563) గ్రూప్-1 పోస్టులకు గాను జూన్ 9న ఉదయం 10.30 గంటల నుంచి ఒంటి గంట వరకు ఈ ప్రిలిమ్స్ పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (3697) మంది అభ్యర్థులు (14) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-1 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (14), డిపార్ట్మెంటల్ అధికారులు (14), అబ్జర్వర్ లు (14), ఫ్లయింగ్ స్క్వాడ్ లు నలుగురు, రూట్ అధికారులు ఐదుగురిని నియమించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.

### అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ కీలక సూచనలు

జూన్ 1న మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష హాల్ టికెట్ లు అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుంచే పరీక్ష హాల్లోకి అనుమతిస్తామని, 9.30 గంటలకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభమవుతుందని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (10 గంటలకు) గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 9866011608 నంబరులో సంప్రదించాలని, నిపుణులు అందించే సలహాలు, సూచనలచే వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు.



### ఈ-ఆఫీస్ పోర్టల్ లోకి అన్ని శాఖల వివరాల నమోదు

అనంతరం ఐడీఓసీ పరిపాలన విభాగానికి సంబంధించి ఆయన సమావేశంలో మాట్లాడారు. సమీకృత కలెక్టరేట్ లోని అన్ని శాఖల ప్రతి ఒక్క స్టాక్ వివరాలు స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. అలాగే ఇన్వెంటరీ మేనేజ్మెంట్ లో భాగంగా ప్రతి ఒక్క ఫైల్ ను ఈ-ఆఫిస్ పోర్టల్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ పరిసరాల్లో పచ్చదనం పెంపునకు మొక్కలను నాటాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. నిర్వహణకు సంబంధించి ఏవైనా మరమ్మతులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

### జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమం

అనంతరం బడిబాట ఏర్పాట్లకు సంబంధించిన వాటిపై ఆయన సమీక్షలో మాట్లాడారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం కానున్నందున, జూన్ 3 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, టెక్ట్స్ బుక్కులు, యూనిఫాంలు, తదితర వాటిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో మహిళా సమాఖ్య లతో సమావేశాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బడి బయట చిన్నారులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలన్నారు. ప్రధానంగా బాలికల చదువును బలోపేతం చేసేందుకు గాను, మహిళా సమాఖ్య లచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీల్లో 5 ఏళ్లు పూర్తయిన చిన్నారులను ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చేర్చాలన్నారు. హాస్టల్ వార్డెన్ లు, ఎంఈఓ లు ఎంతో బాధ్యతగా ఇంటింటికీ వెళ్లి బడి బయట పిల్లలను గుర్తించి, అవగాహన కల్పించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఆదేశించారు. జూన్ 10 లోపు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను వేగవంతం చేసి, పూర్తిచేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలను సందర్శించి, శానిటేషన్, తాగునీరు వంటి వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీఓ ఘనపూర్ (స్టేషన్) డీఎస్ వెంకన్న, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారాలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఆర్టీసి డిపో ఉద్యోగులు కిలో మీటర్ ఆదాయం (ఇపికె) సాధించి ఆర్థికంగా, కేఎంపిఎల్ సాధించి డీజిల్ పొదుపు చేసి ఆయా స్థాయిలలో డిపోను బలోపేతం చేసినందుకు మే నెలలో డ్రైవర్, కండక్టర్లు, మెకానిక్, శ్రామిక్, ఎక్స్ట్రా మైలేజ్ విభాగాలలో ఎన్నికయిన ఆదర్శ ఉద్యోగులకు వారికి ప్రత్యేకంగా ప్రశంసలు తెలియజేస్తూ ఆదర్శ అభినందనసభ గురువారం నిర్వహించి వారిని అభినందిస్తూ నగదు పారితోషికం, ప్రశంసా పత్రాలను డిపో మేనేజర్ బిపాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలలో వీరిని ఆదర్శంగా తీసుకుంటూ ప్రతి ఒక్కరు పురస్కారాలు అందుకొనేందుకు ముందు ఉండాలని, పాటుపడాలని ఆశిస్తున్నానని డిఎం అన్నారు. కార్యక్రమంలో సీఐ భారతిబాయి, ఎంఎఫ్ పుప్పాల యాదగిరిలున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను సన్మానించాలి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన, ఉద్యమాన్ని ఉధృతం చేసి ముందుకు నడపిన తెలంగాణా ఉద్యమకారులను,తెలంగాణరాష్ట్ర ఏర్పాటు ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో తెలంగాణా కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబాలను తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం రోజైన జూన్ 2న ఘనంగా సన్మానించి గౌరవించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. గురువారం అతను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి అమరుల త్యాగం, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి దోహదపడిందన్నారు. అలాంటి వారిని రాష్ట్రం సిద్ధించాక విస్మరించారన్నారు. కొత్త ప్రభుత్వంలోనైనా ఉద్యమకారులు, అమరుల కుటుంబాలను గుర్తించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉద్యమకారులను గౌరవించాలని కోరారు.

# నూతన డ్రైనేజ్ నిర్మాణం చేపట్టాలని వినతి

## న్యూ గడ్డి అన్నారం కాలనీవాసులు

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

గురువారం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసులు తమ యొక్క కాలనీ సమస్యల మీద ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి కాలనీ మొత్తం డ్రైనేజీ నీటితో అతలాకుతలం కావడం జరుగుతుంది అని తెలిపారు. పక్క నియోజకవర్గం ఐ.ఎస్.సదన్. నుంచి వచ్చే నూతన డ్రైన్ నిర్మాణం వల్ల ఇట్టి ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతుంది అని తెలిపారు. కావున మాకు కూడా నూతన డ్రైన్స్ నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికల కోడ్ రాకముందే నూతన డ్రైన్స్ నిర్మాణ పనుల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది అని తెలిపారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో టెండర్ ప్రక్రియ కొంత ఆలస్యంగా జరిగింది అని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియాగానే నూతన బాక్స్ డ్రైన్స్ కోసం టెండర్లు వేయించి విలుఅయినంత త్వరగా పనులు మొదలుపెట్టడం జరుగుతుంది అని తెలిపారు. ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే మీకు మరియు చుట్టుపక్కల కాలనీ వాసులకు ముంపు సమస్యల నుండి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.దానికి కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,కాలనీ అధ్యక్షులు రఘు,ప్రసాద్, రామ్మోహన్ రాజు పాల్గొన్నారు.

# మీ శ్రమే మీ భవితకు పునాది

## కష్టపడితే ఉజ్వల భవిష్యత్ రియల్ అడ్వయిజర్ శేఖర్ పులుగుర్త




**తార్నాక, అక్షిత ప్రతినిధి :**

పెట్టుబడి లేకుండా మీ శ్రమే మీ భవితకు పునాదిలాంటిదని రియల్ రంగంలో విశిష్ట అనుభవం గడించిన రియల్ అడ్వయిజర్ శేఖర్ పులుగుర్త అన్నారు. గురువారం తార్నాకలోని రాజా ఇన్ఫ్రా డెవలఫర్స్ మార్కెటింగ్ టీంను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కష్టపడితే ఉజ్వల భవిష్యత్ మీ సొంతం కానుందన్నారు. పైసా పెట్టుబడి లేకుండా మీ సమయాన్ని వెచ్చించి మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్లాలన్నారు. రాజా ఇన్ ఫ్రా డెవలపర్స్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విల్లా ప్రైం ప్రాజెక్టుపై అవగాహన కల్పించారు. హైదరాబాద్ నగరం రోజురోజుకు మరింత విస్తరిస్తుందని, రియల్ రంగంలో రారాజుగా విలసిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓపెన్ ప్లాట్, అపార్ట్ మెంట్ ఫ్లాట్స్ కంటే హైదరాబాద్ నగర వాసులు ప్రస్తుతం గేటెడ్ కమ్యూనిటితో కూడిన విల్లాలపై దృష్టి సారించారన్నారు. సువిశాలంగా ఉన్న విల్లాల్లో విలాసంగా ఉండేందుకు ఎంతటి ఖర్చుకు కూడా వెనుకాడడం లేదన్నారు. సకల సదుపాయాలు కల్గి ఉండి అత్యాధునిక వసతులున్న విల్లాలను కొనుగోలు చేసేందుకు ప్రజలు ఉత్సుకత ప్రదర్శిస్తున్నారన్నారు. రాజా ఇన్ ఫ్రా డెవలఫర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రీనరీ, హరిత ప్రాధాన్యతతో కూడిన అత్యాధునిక వసతులతో నిర్మలా ట్రాన్ క్విల్ విల్లాలను గౌరెల్లిలో అందుబాటులోకి తెచ్చామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు చేరువలో 8.4 ఎకరాల్లో 110 విల్లాలు, 175-234 గజాల్లో 2975, 3978 చ.అ. విస్తీర్ణంలో సువిశాలమైన విల్లాలను అందుబాటుల్లోకి తెచ్చామని, మునుపెన్నడు లేనివిధంగా విల్లామెట్స్, 20 వేల విస్తీర్ణంలో క్లబ్ హౌస్ ను నిర్మించనున్నట్లు చెప్పారు. ఇన్ వెస్టర్లు పెట్టిన పెట్టుబడికి అనతి కాలంలోనే ఎన్నో రెట్లు అధికం కానుందన్నారు. అనంతరం శేఖర్ పులుగుర్త, జనపరెడ్డి రవీందర్ లనురాజా ఇన్ ఫ్రా డెవలఫర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ రాజు, అక్షిత గ్రూప్ ఆఫ్ న్యూస్ పేపర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దాస్ యం శాలువాలతో సత్కరించారు. రాజా ఇన్ ఫ్రా డెవలఫర్స్ సేల్స్ డైరెక్టర్ గా జనపరెడ్డి రవీందర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాజా ఇన్ ఫ్రా డెవలఫర్స్ హెచ్ ఓడి రజని, గాయత్రి, స్నేహ, నీరజ, భాను, సాయి తదితరులు పాల్గొన్నారు.

